http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 5 మే 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

కింగ్ మేకర్ కాదు

'కింగే'

పోటీ చేసిన రెండు

చోట్లా 'విజయ్'మే!

వివరాలు 2లో..

దేశంలో కమ్యూనిస్టుల పాలన కనుమరుగు!

## తొలి ఇన్నింగ్స్‌లోనే

# విజయం





తమిళనాడులో 'విజిల్' వేసిన విజయ్

బెంగాల్‌లో ఎగురవేసిన బీజేపీ జెండా

కేరళలో బోల్తా పడ్డ కమ్యూనిస్టు పార్టీ..

కాంగ్రెస్ కూటమి ఘన విజయం

సర్వే ఫలితాలకు భిన్నంగా ఎన్నికల ఫలితాలు

ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాల సంచలనం

2



## ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతిచ్చిన ప్రజలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు
- నటుడు విజయ్, ఆయన పార్టీ తమిళగ వెట్రి కళగంకు తెలిపిన అభినందనలు
- తొలి ఎన్నికల్లోనే టీవీకే అద్భుత ప్రదర్శన కనబరిచిందని ప్రశంస
- తమిళనాడు అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని హామీ

2

## ఎన్నికల విజయాన్ని కరూర్ మృతులకు అంకితం చేసిన టీవీకే పార్టీ

- కరూర్ తొక్కిసలాట మృతులకు టీవీకే తమ చారిత్రక విజయం అంకితం
- తమిళనాడు ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన నటుడు విజయ్ పార్టీ
- మహిళల మద్దతుతోనే గెలిచామని, ఇది ఒక విప్లవమని పార్టీ నేతల వ్యాఖ్య
- ఎమ్మెల్యేల ఫిరాయింపుల భయంతో రిసార్టుకు తరలించే యోచనలో టీవీకే

2

### రెండు బిల్లుల వ్యతిరేకతే

## వారికి శాపం

- మహిళా బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించిన పార్టీలకు గుణపాఠం
- దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ ఇక అధికారంలోకి రాదు
- రాహుల్ గాంధీని రాజకీయ నాయకులుగా ఆ పార్టీ నాయకులే గుర్తించడం లేదు.
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



**కరీంనగర్:**

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఫలితాల వెలువడుతున్నాయి. ఐదింట మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం అందుకోనుంది. తమిళనాడులో ఫలితాలు హంగ్ దిశగా, కేరళలో యూడీఎఫ్ విజయం దిశగా వెళ్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించిన పార్టీలకు గుణపాఠం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తాజాగా కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా3లో



### బెంగాల్‌లో విజయం సాధించాం.. తదుపరి లక్ష్యం తెలంగాణ

- తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా ఎగురుతుందని ధీమా
- రాష్ట్ర పురోగతి డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సాధ్యమని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతున్నారన్న బీజేపీ

**హైదరాబాద్**

పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధించామని, అసోంను తిరిగి నిలబెట్టుకున్నామని, ఇక తమ తదుపరి లక్ష్యం తెలంగాణ అని రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్లటంతో హైదరాబాద్‌లోని బీజేపీ - మిగతా3లో

### కాంగ్రెస్ పాలనలో

## కేరళ అభివృద్ధి

- కేరళలో యూడీఎఫ్ ఘన విజయం..
- కేరళలో యూడీఎఫ్ కూటమి సాధించిన ఘన విజయంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.
- ఇది చారిత్రాత్మక విజయంగా అభివర్ణిస్తూ, పార్టీ అగ్రనేతలను ప్రశంసించారు
- తన ప్రచారానికి లభించిన ఆదరణకు కృతజ్ఞతలు
- ఈ గెలుపు తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్తేజాన్ని నింపింది
- తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ప్రజాస్వామ్య విలువలు, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నాయి



**హైదరాబాద్**

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి సాధించిన విజయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ ఫలితాలను చారిత్రాత్మక విజయంగా అభివర్ణిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం సాధారణం కాదని, కష్టపడి సాధించిన గొప్ప ఫలితమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, కే.సి. వేణుగోపాల్, దీపా దాస్ మున్షీ నాయకత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు. వారి మార్గదర్శకత్వమే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. కేరళలో జరిగిన ప్రచారంలో ప్రజలు తనపై చూపిన ప్రేమ, ఆత్మీయతకు రేవంత్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల తరఫున కూడా ధన్యవాదాలు తెలుపుతూ, ఈ అనుబంధం తనకు ఎప్పటికీ - మిగతా3లో

# తొలి ఇన్నింగ్స్‌లోనే విజయం

అవి 2021 తమిళనాడు శాసన సభ ఎన్నికలు... పోలింగ్ రోజున హీరో విజయ్ చెన్నైలోని తన ఇంటి నుంచి సైకిల్ తొక్కుకుంటూ బయటకు వచ్చారు... సైకిల్ తొక్కుతూ పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు వేసి వచ్చారు... తద్వారా తాను రాజకీయాల్లోకి వస్తానని తొలిసారి గా సంకేతం ఇచ్చారు. అప్పుడు సైకిల్ తొక్కుతూ బయటకు వచ్చిన విజయ్ ఐదేళ్ల తర్వాత రాజకీయ తొలి ఇన్నింగ్స్ లోనే అధికార డీఎంకే ప్రభుత్వాన్ని తొక్కేస్తారని ఎవరూ ఊహించనే లేదు...50 ఏళ్లుగా తమిళనాడులో రెండు మర్రి చెట్లలా బలంగా పాతుకు పోయిన డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీల కూకటి వేళ్ళ ను ఓ కుదుపు కుదుపుతాడని అంచనా వేయనే లేదు. ఎందుకంటే... తమిళుల తిరుగులేని తలైవా రజినీకాంత్ 20 ఏళ్లు రాజకీయాల్లోకి అదిగో వస్తాను... ఇదిగో వస్తాను అని ఊరించి... ఊరించి... ఎట్టకేలకు పార్టీ పెడుతున్నా అని 2020లో ప్రకటించి... అంత లోనే తోకముడిచేసిన తీరు చూశారు. రాజకీయ పార్టీకి క్లాప్ కొట్టక ముందే ప్యాకప్ చెప్పి... మళ్ళీ సినిమా షూటింగ్ లకు.. షాట్ రెడీ... యాక్షన్...అని అన్నారు.. అభిమానులకు షాక్ ఇచ్చారు. రజినీకాంత్ అసాధ్యం అనుకున్నది విజయ్ సుసాధ్యం చేసి చూపించారు. అలాగనీ విజయ్ పార్టీ తమిళగ వెట్రి కజగం (టీఎంకే) గెలుపేమీ నల్లేరు మీద నడక ఏమీ కాలేదు. విజయ్ పార్టీ ప్రకటించినప్పటి నుంచీ... అటు రాష్ట్రం లో అధికారం లో ఉన్న డీఎంకే ఇటు కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్నీ పెట్టాయి... విజయ్ మొదటి ఎన్నికల సభ లో తొక్కిసలాట తో కొందరు చనిపోయారు..అదే అవకాశంగా చేసుకుని ఆయన పై కేసులు పెట్టారు.. తర్వాత పార్టీ సభలకు అనుమతులు ఇవ్వ లేదు.. ఏఐఏడీఎంకే, బీజేపీ కూటమి లో చేరాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి చేశారు.. అందుకు విజయ్ ఒప్పుకోలేదు.. తమ పార్టీ టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తుంది అని తెగేసి చెప్పారు.. ఆ తరువాతే విజయ్ భార్య ( అప్పటికే ఎన్నో ఏళ్ళుగా విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారు) ఆయన పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలు దేశం లో సంచలనం సృష్టించాయి. కానీ తమిళనాడు లో మాత్రం ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు అన్నది వాస్తవం.. ఎందుకంటే విజయ్ తన భార్య తో ఎన్నో ఏళ్ల క్రితమే విడిపోయారన్నది ఆ రాష్ట్రం లో



అందరికీ తెలిసిన విషయమే.. ఎన్నికల ముందు ఆయన భార్య ఆరోపణలు చేయడం వెనుక ఏ పార్టీ పాత్ర ఉందన్నది కూడా ఇట్టే ఊహించారు.. అందుకే ఆ ఆరోపణలు టీవీకే పార్టీ పై ఇటువంటి ప్రతికూల ప్రభావం చూపించ లేదు. ఎన్నికల్లో ఆయన సోషల్ మీడియా, డిజిటల్ మీడియా లను టీవీకే పార్టీ చాలా ప్రభావవంతంగా సద్వినియోగం చేసుకుంది. పక్కా ప్లానింగ్ తో ప్రజల్లోకి ప్రధానంగా జెన్ జీ తరం లోకి దూసుకుపోయింది. డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలపై మితిమీరిన విమర్శలు చేయ లేదు.. వివాదాస్పదంగా వ్యవహరించ లేదు.. విజయ్ తాను చెప్పాల్సింది సూటిగా చెప్పారు. తమిళ రాజకీయాలకు మూలమైన ద్రవిడ వాదానికి కట్టుబడి ఉంటాం.. లౌకికవాద పార్టీగా నిలుస్తాం.. డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీ లతో విసుగెత్తి పోయిన తమిళనాడు కు కొత్త తరహా రాజకీయాలు చేస్తాం .. మెరుగైన పరిపాలన అందిస్తాం.. అనే స్పష్టం చేస్తూ ప్రచారం చేశారు. తమిళనాడులో మ్యాజిక్ ఫిగర్ 100 స్థానాలకుపైగా విజయం సాధించారు. మరో వైపు ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఓటమి చెందారు.

**పశ్చిమ బెంగాల్‌లో దీదీకి దిమ్మదిరిగే ఫలితం!**

అందరూ ఊహించినట్టే బెంగాల్‌లో బీజేపీ ఎక్కువ స్థానాలు కైవసం చేసుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పీడుకు బ్రేకులు వేసింది. మమతా పార్టీ కేవలం 88 చోట్ల మాత్రమే ముందంజలో ఉంది. ఇక్కడి అసెంబ్లీలో మెజారిటీకి 148 కావాలి. బీజేపీ ఆ లక్ష్యాన్ని అధిగమించే దిశగా దూసుకుపోతోంది. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న కేరళలో ప్రస్తుత ముఖ్యమంత్రి పినరాయి విజయన్ పోటీ చేసిన స్థానంలో కూడా గెలిచే పరిస్థితిలేదు. ఇక్కడ కాంగ్రెస్ కూటమి అధికారం చేపట్టేందుకు స్పష్టమైన మెజార్టీ సాధించింది. అస్సాంలో హిమంత హ్యాట్రిక్‌కు రెడీ! హిమంత బిశ్వ శర్మ నేతత్వంలోని బీజేపీ మెజారిటీ మార్కు దాటి 99 నుంచి 101 స్థానాల వరకు ముందంజలో నిలిచింది. పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్ కూటమి తిరిగి అధికారం దక్కించుకుంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రంగస్వామి విజయం సాధించారు. తిరిగి ఆయనే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# ఎన్నికల విజయాన్ని కరూర్ మృతులకు అంకితం చేసిన టీవీకే పార్టీ

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, తమ గెలుపును కరూర్ తొక్కిసలాట మృతులకు అంకితమిచ్చింది. ఎన్నికల ప్రచారంలో జరిగిన ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. "ఈ చారిత్రక విజయాన్ని కరూర్‌లో మనం కోల్పోయిన 41 మంది కుటుంబాలకు అంకితమిస్తున్నాం" అని టీవీకే నేత ఆధవ అర్జున ప్రకటించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. నటుడు విజయ్ నాయకత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించి, ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగిన డీఎంకే, ఏఐఏడీఎంకేల ఆధిపత్యానికి గండికొట్టింది. మహిళలు విజయ్‌ను తమ కొడుకుగా, సోదరుడిగా భావించి మద్దతు ఇవ్వడం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆధవ అర్జున తెలిపారు. ఈ తీర్పును ఒక విప్లవంగా అభివర్ణించిన ఆయన, కరూర్ ఘటనకు డీఎంకేదే బాధ్యత అని ఆరోపించారు. ఫలితాల అనంతరం పార్టీ ఫిరాయింపులను నిరోధించేందుకు టీవీకే అధిష్ఠానం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. గెలిచిన ఎమ్మెల్యేలను చెన్నై సమీపంలోని ఒక ప్రైవేట్ రిసార్టుకు తరలించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీవీకేతో పొత్తు పెట్టుకునే అవకాశాలపై కాంగ్రెస్ పార్టీ తమ




అధిష్టానానికి నివేదిక పంపినట్లు సమాచారం. విజయ్ విజయంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం అభినందనలు తెలిపారు. గతంలో రజనీకాంత్, కమల్ హాసన్ వంటి నటుల రాజకీయ ప్రవేశానికి భిన్నంగా, క్షేత్రస్థాయిలో యువతను, మార్పు కోరుకునే వర్గాలను ఏకం చేసి విజయ్ ఈ విజయాన్ని అందుకున్నారు. ఈ ఫలితాలతో తమిళనాడు రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయం మొదలైందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బంగాల్‌లో రికార్డు స్థాయి పోలింగే టీఎంసీ కొంప ముంచిందా?

బంగాల్‌లో బీజేపీ ఘన విజయం సాధించగా, 15 ఏళ్లపాటు ఏకఛత్రాధిపత్యంగా పాలించిన మమతా బెనర్జీ టీఎంసీ సర్కార్ ఓటమి పాలైంది. ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడమే టీఎంసీ కొంప ముంచిందా ఆ పార్టీ ఓటమికి గల ప్రధాన కారణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. మమతా బెనర్జీ 15 ఏళ్లపాటు బంగాల్‌ను పాలించారు. సుదీర్ఘ పాలన చేసే ఏ రాజకీయ పార్టీకైనా సహజంగా కొంత మేర ప్రజావ్యతిరేకత రావడం సహజం. కానీ ఈసారి తీవ్ర అసంతృప్తి నెలకొంది. 15 ఏళ్ల క్రితం మమత 'మా, మాటి, మనుష్' (తల్లి, నేల, ప్రజలు) అనే నినాదంతో టీఎంసీని గెలిపించారు. వరుసగా మూడు సార్లు ఆమె బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి ఈ నినాదమే మూలస్తంభంగా నిలిచింది. కానీ ఈసారి పరిస్థితి మొత్తం తారుమారు అయ్యింది. నిరుద్యోగం, స్థానిక నేతలపై ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. పైగా కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలు నిరంతరం టీఎంసీ నేతలపై దాడులు చేశాయి. దీనిని అవినీతిపై పోరాటంగా వర్ణిస్తూ బీజేపీ ఓటర్లను ఆకర్షించింది. చాలా కాలంగా టీఎంసీ ఎన్నికల విజయానికి మహిళలే వెన్నెముకగా నిలిచారు. గత దశాబ్దకాలంగా మమత ఈ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు అనేక మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. వీటిలో లక్ష్మీ భండార్? (నగదు బదిలీ పథకం), బాలికల కోసం కన్యాశ్రీ పథకం లాంటివి ఉన్నాయి. అయితే ఈసారి బీజేపీ ఈ మహిళా ఓటర్లను తనవైపు తిప్పుకుంది. టీఎంసీకి పోటీగా మహిళల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అంతేకాదు ఆర్?జీ కర్ మెడికల్ కాలేజ్ హత్యాచారం కేసును ప్రధాన అస్త్రంగా మలుచుకుంది. అంతేకాదు బాధితురాలి తల్లికి పానిహటి స్థానంలో తమ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపింది. ఇది కాషాయ పార్టీకి కలిసొచ్చింది. ఆమె విజయం సాధించింది.

**ముస్లిం ఓట్లు**

బంగాల్‌లో ముస్లిం జనాభా దాదాపు 27 శాతం మేర ఉంది. బంగాల్‌లో ఎవరు అధికారంలోకి రావాలో నిర్ణయించడంలో వీరిదే కీలక పాత్రగా ఉంది. ఇంతకు ముందు టీఎంసీ ఈ ముస్లిం సమాజం అధికంగా ఉన్న ప్రాంతాల్లో 75 స్థానాలను గెలుచుకుంది. కానీ ఈసారి సీన్ పూర్తిగా మారిపోయింది. రాజకీయంగా కీలకమైన మాల్దా, ముర్షిదాబాద్?, ఉత్తర దినాజ్?పుర్? జిల్లాల్లో స్పష్టంగా మార్పు కనిపించింది. ఈ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడడం, ఓటర్ల జాబితాలో సమస్యలు, పాలనపై ఆందోళనలు పెరిగాయి. దీనిని అవకాశంగా తీసుకున్న కాంగ్రెస్ అక్కడ బలపడింది. పైగా ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) కూడా ఓట్లను చీల్చే శక్తివంతమైన పార్టీగా ఎదిగింది. ఇవన్నీ ఈ ఎన్నికల్లో టీఎంసీని తీవ్రంగా దెబ్బతీశాయి. బంగాల్?లో రెండు దశలో పోలింగ్ జరిగింది. 2026 ఏప్రిల్? 23న జరిగిన మొదటి దశ పోలింగ్?లో 93.19 శాతం ఓటింగ్, ఫిబ్రవరి 29న జరిగిన రెండో దశ పోలింగ్?లో 91.66 శాతం ఓటింగ్? నమోదు అయ్యింది. మొత్తం కలిపి బంగాల్?లో 92.47 శాతం ఓటింగ్ జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ఓటింగ్ జరగడం ఇదే మొదటిసారి. అయితే పెరిగిన ఓటింగ్ బీజేపీకి కలిసొచ్చినట్లు తెలుస్తోంది. ఎస్?ఐఆర్? తర్వాత ఓటర్ల జాబితా నుంచి తమ పేర్లను తొలగిస్తారనే భయంతో, చాలామంది ఇతర ప్రాంతాల్లో ఉన్న బంగాల్ పౌరులు, వలస కార్మికులు స్వరాష్ట్రానికి వచ్చి ఎన్నికల్లో పాల్గొన్నారు. ఇలా వచ్చిన వలస కార్మికుల్లో మెజార్టీ ఓటర్లు బీజేపీకే ఓటేసినట్లు ట్రెండ్స్ ను చూస్తే అర్థమవుతోంది. బంగాల్‌లో జనాభాలో 17 శాతంగా ఉన్న షెడ్యూల్ కుల సమూహం మతువా. వీరిని ఆకట్టుకునేందుకు బీజేపీ ప్రత్యేక ప్రణాళిక వేసి, అనేక తాయిళాలు ప్రకటించింది. వీరి మద్దతు బీజేపీ విజయానికి ప్రధాన కారణమైంది.

**బీజేపీ యంత్రాంగం**

వాస్తవానికి బంగాల్?లో టీఎంసీకి క్షేత్రస్థాయిలో బలమైన



యంత్రాంగం, వీరవిధేయులైన కార్యకర్తలు ఉన్నారు. దీనిని ఓవర్ టేక్ చేస్తూ, ఈసారి బీజేపీ తన శాయశక్తులా బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తన కార్యకర్తలను ఇంటిఇంటికీ వెళ్లి ప్రచారం చేసేలా చేసింది. పైగా బీజేపీకి డిజిటల్ ప్రచారం కూడా బాగా కలిసొచ్చింది. ఇవన్నీ మమతా బెనర్జీకి నష్టం కలిగించాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అవినీతి కుంభకోణాలు**

ఇక మమత హయాంలో అనే అవినీతి ఆరోపణలు టీఎంసీ పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఉపాధ్యాయుల నియామకంలో జరిగిన అక్రమాలు ఆ పార్టీని ఇరకాటంలో పడేశాయి. మాజీ మంత్రి పార్థ ఛటర్జీ అనుచరుల ఇళ్లలో కోట్లాది రూపాయలు దొరకడం, ఆ విజువల్స్ నెట్టింట వైరల్ కావడంతో పార్టీకి నష్టం జరిగింది. శారద, నారద లాంటి పాత కుంభకోణాల గురించి కూడా విపక్షాలు ప్రస్తావిస్తూ టీఎంసీ అవినీతిలో కూరుకుపోయిందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ఇవన్నీ మమత సర్కార్?ను తీవ్రంగా దెబ్బతీశాయని చెప్పకతప్పదు. ఈ ఎన్నికల ప్రచార సమయంలో అక్రమ వలసదారులను దేశం నుంచి తరిమేస్తామని బీజేపీ స్పష్టంగా పేర్కొంది. అంతేకాదు మమత సర్కార్? అక్రమ వలసదారులకు అండగా నిలుస్తోందని ఆరోపించింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులు స్థానిక ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నారని పేర్కొంది. దీనికి బలం చేకూరుస్తూ ఎన్నికల సంఘం ఎస్?ఐఆర్? చేపట్టి సుమారు 89 లక్షల మంది పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించింది. ఇందులో ఎక్కువ మంది టీఎంసీ మద్దతుదారులేనని ఓ అంచనా. ఇది కూడా టీఎంసీకి గట్టి ఎదురుదెబ్బేనని చెప్పకతప్పదు. ఈ విధంగా పలు కారణాలు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీని తీవ్రంగా దెబ్బతీశాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## కింగ్ మేకర్ కాదు 'కింగే'

## పోటీ చేసిన రెండు చోట్లా 'విజయ్'మే!

నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) చీఫ్ విజయ్ సంచలనం సృష్టించారు. తమిళ రాజకీయాల్లో అసాధ్యమనుకున్నది సుసాధ్యం చేసి చూపించారు. పార్టీని స్థాపించిన కేవలం రెండేళ్లకే చరిత్ర లిఖించారు. టీవీకే ఏర్పాటు తర్వాత తొలిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలతో 'విజిల్' వేయించి మెజార్టీ స్థానాలు గెలవడం ద్వారా అటు సినిమాల్లోనే కాదు.. ఇటు పాలిటిక్స్‌లోనూ 'సూపర్ హిట్' కొట్టారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగిన విజయ్.. రెండు చోట్లా తన సమీప ప్రత్యర్థులను ఓడించి సత్తా చాటారు.

**కింగ్ మేకరే అన్నారు.. కానీ..!**

కొన్ని ఎగ్జిట్‌పోల్స్, కొందరు రాజకీయ విశ్లేషకులు ఈ ఎన్నికల్లో విజయ్ ప్రభావం అంతగా ఏమీ ఉండకపోవచ్చని.. ఆయన ఓట్లు చీలుస్తారని, ఒకవేళ హంగ్ వస్తే ఆయన కింగ్‌మేకర్ అవుతారంటూ రకరకాల అంచనాలను వెలువరించారు. కానీ, వాటన్నింటినీ తారుమారు చేస్తూ టీవీకే అనూహ్యంగా అత్యధిక స్థానాలు గెలుచుకొని ఆయన కింగ్‌గా అవతరించడం ఇప్పుడు దేశమంతా హాట్‌టాపిక్ అయింది. ఇప్పటివరకు వచ్చిన ఫలితాలను చూస్తే.. మొత్తం 234 సీట్లకు గాను టీవీకే 100కి పైగా స్థానాల్లో గెలుపు/ఆధిక్యంలో ఉండగా.. అధికార డీఎంకే కూటమి 70కి పైగా, అన్నాడీఎంకే కూటమి 50కి పైగా స్థానాల్లో గెలుపు/ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఈ అపూర్వ విజయంతో మంచి జోష్‌లో ఉన్న టీవీకే శ్రేణులు, నేతలు ప్రభుత్వ ఏర్పాటు దిశగా ముమ్మర కసరత్తు చేస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే విజయ్ మే 7న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు వార్తలొస్తున్నాయి.

**తన కారు డ్రైవర్ కొడుకుకు సీటిచ్చి..**

విజయ్ అత్యంత సామాన్యులకే సీట్లు కేటాయించడం ద్వారా తనదైన మార్కు చూపించారు. అలా ఎంచుకున్న వ్యక్తి చేతుల్లోనే సీఎం స్టాలిన్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. రాజకీయ వారసత్వానికి భిన్నంగా విజయ్ క్షేత్రస్థాయి కార్యకర్తలకే సీట్లు ఇవ్వడంతో ప్రజలూ భిన్నంగా ఆలోచించారు. తన వద్ద దాదాపు 30 ఏళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేసి, ప్రస్తుతం సహాయకుడిగా కొనసాగుతున్న రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌ను చెన్నైలోని విరుగంబాక్కం నియోజకవర్గం నుంచి విజయ్ బరిలో దించగా.. డీఎంకే అభ్యర్థిపై ఆయన ఆధిక్యంతో స్పష్టమైన విజయం దిశగా దూసుకెళుతుండటం విశేషం.

**ఆటోడ్రైవర్ అపూర్వ విజయం..**

అలాగే, రోయపురం నియోజకవర్గంలో ఓ ఆటో డ్రైవర్‌కు విజయ్ సీటు ఇచ్చారు. ఈ స్థానం నుంచి బరిలో నిలిచిన ఆటో డ్రైవర్ కె.విజయ్ ధాము శక్తిమంతమైన రాజకీయ వారసత్వం కలిగిన వ్యక్తులనే ఓడించి అద్భుత విజయం సాధించారు. ఐదు సార్లు ఎమ్మెల్యే డా.జయకుమార్ (అన్నాడీఎంకే), మాజీ మంత్రి రెహ్మాన్ ఖాన్ తనయుడు సుబైర్ ఖాన్‌లను ఓడించి సరికొత్త రికార్డు నెలకొల్పారు. విజయ్ ధాముకు మొత్తంగా 59,091 ఓట్లు రాగా.. తన సమీప ప్రత్యర్థి, డీఎంకే అభ్యర్థిపై 14,249 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం విశేషం.

## దేశంలో కమ్యూనిస్టుల పాలన కనుమరుగు..!

**హైదరాబాద్ :** ఇటీవల ఐదు రాష్ట్రాలకు నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో దేశ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నో పార్టీలు పురుడు పోసుకొని రాజకీయాల్లో తమ అస్థిత్వాన్ని చాటుకుంటున్నాయి. ఈ క్రమంలో కేరళలో ఎల్డీఎఫ్ కూటమి ఓడిపోవడంతో దేశంలో కమ్యూనిస్టుల పాలనకు తెరపడినట్లయింది. 1957లోఈఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలో కేరళలో ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కేరళ, పశ్చిమ బెంగల్, త్రిపుర ఇలా 49 ఏండ్ల ఏండ్లలో ఏదో ఒక చోట గెలుస్తూ అధికారాన్ని కాపాడుకుంటూ వస్తున్నది. అయితే, 2026 ఏప్రిల్‌లో కేరళతో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరిగాయి. కేరళలో మొన్నటి వరకు సీపీఎం పార్టీ నాయకుడు పినరయి విజయన్ నాయకత్వంలో ఆ పార్టీ వరుసగా రెండు సార్లు గెలిచి పాలన సాగిస్తున్నది. ఈ రోజు వెలువడిన ఫలితాల్లో కేరళలో ఎల్డీఎఫ్ కూటమి ఘన విజయం సాధించింది. దీంతో కేరళలలో అధికారంలోకి వచ్చిన వామపక్షాలు కేరళలలో ఓటమితోనే తన ప్రస్థానాన్ని ముగించినట్లయింది.

## ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

పశ్చిమ బెంగాల్‌లో కమలం వికసించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంపై ఆయన ఈమేరకు స్పందించారు. 2026 ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. మరోవైపు.. అస్సాం ప్రజలు మరోసారి ఎన్డీయేను ఆశీర్వదించారని పేర్కొన్నారు. తమిళనాడులో టీవీకే అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. తమిళనాడు పురోగతికి, అక్కడి ప్రజల సంక్షేమానికి కేంద్రం పాటుపడుతూనే ఉంటుందని చెప్పారు. "బెంగాల్ ఎన్నికల్లో ప్రజాశక్తిదే పైచేయి అయ్యింది. భాజపా సుపరిపాలన రాజకీయాలు ఘన విజయం సాధించాయి. ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. వారి కలలను, ఆశయాలను నెరవేర్చడానికి సాధ్యమైనంత మేర కృషి చేస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు, గౌరవాన్ని కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. అస్సాంలో సాధించిన గెలుపు.. అభివృద్ధికి, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి మేం చేస్తున్న ప్రయత్నాలకు లభిస్తున్న మద్దతును చాటిచెబుతోంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

**భారత్ అంతా 'మోదీమయం'.. భాజపా ప్రత్యేక మ్యాప్**

కార్యకర్తల కృషి లేకపోతే బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయం సాధ్యమయ్యేది కాదని ప్రధాని మోదీ అన్నారు. ఏళ్ల తరబడి వారు క్షేత్రస్థాయిలో శ్రమించారని, ఎన్నో ప్రతికూలతలను అధిగమించారని.. వారే తమ పార్టీకి అసలైన బలమని చెప్పారు. కేరళలో విజయంపై యూడీఎఫ్‌కు అభినందనలు తెలిపారు. వికసిత్ కేరళ కోసం కేంద్రం తరఫున సహకారం కొనసాగిస్తామన్నారు. పుదుచ్చేరిలో ఎన్.రంగసామి సర్కారు పనితీరు ఆధారంగా ఓటర్లు ఎన్డీయేకు మరోసారి అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొంటూ.. కృతజ్ఞతలు తెలిపారు.

## కాళ్లతో మెట్రిక్యులేషన్ పరీక్షలు రాసిన బాలిక

సంకల్పం ఉంటే ఎలాంటి అడ్డంకులైనా అధిగమించవచ్చని మరోసారి నిరూపించింది ఒడిశాకు చెందిన ఓ బాలిక. పుట్టుకతోనే చేతులు లేకపోయినా, కాళ్లు సరిగా లేకున్నా పట్టు వదలని విక్రమార్కుడిలా చదువు కోసం పోరాడింది. చేతులు లేకపోతేనేం కాళ్లతో రాయడం నేర్చుకుంది. ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించినప్పటికీ వాటిని పక్కనపెట్టి, ఇతర విద్యార్థుల్లానే పరీక్ష హాల్లో కూర్చొని తన ప్రతిభను చాటేది. ఆ పట్టుదలతోనే 10వ తరగతి పరీక్షలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. అలా తల్లిదండ్రులను గర్వపడేలా చేస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలిచింది. ఆమెనే ఒడిశాకు చెందిన లక్ష్మీ ఖేముడు. ఆమె ప్రయాణం ఎలా సాగిందో ఈటీవీ భారత్? కథనంలో తెలుసుకుందాం.

**చిన్ననాటి నుంచే చేతులు లేవు**

మల్కన్‌గిరి జిల్లాలోని ధేపగుఢా గ్రామానికి చెందిన నారాయణ ఖేముడు రోజూవారి కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అతడి పెద్ద కుమార్తె లక్ష్మీ ఖేముడు. పుట్టుకతోనే శారీరక దివ్యాంగురాలు. లక్ష్మీకి చేతులు, కాళ్లు సరిగా పనిచేయవు. సొంతంగా నిలబడే శక్తి కూడా ఆమెకు లేదు. అందుకే ఆమె వీల్‌చైరే ఆధారంగా జీవిస్తోంది. అయితే ఆమెకు బాగా చదువుకోవాలనే కోరిక మాత్రం ఉంది. లక్ష్మీ కోరికను ఆమె కుటుంబం అర్థం చేసుకుంది. తమకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా లక్ష్మీని చదివించడానికి ఏ మాత్రం తల్లిదండ్రులు వెనుకాడలేదు. లక్ష్మీ తండ్రి ఐదో తరగతి వరకు చదివారు. ఆమె తల్లి సుభద్ర నిరక్షరాస్యురాలు. అయినప్పటికీ ఆ దంపతులు తమ కుమార్తెకు ఉన్న చదువుకోవాలనే కోరిక నేరవేర్చేందుకు సిద్ధమయ్యారు. అలా లక్ష్మీ సింధిమాల ఉన్నత పాఠశాలలో తన విద్యను అభ్యసిస్తోంది. లక్ష్మీ చేతులు లేకపోయినా కాళ్లతో రాయడం సాధన చేసింది. అలా పదో తరగతి వరకు అందరి విద్యార్థులాగానే పరీక్షలు రాస్తూ, మంచి మార్కులు సాధించేది. ఇటీవల జరిగిన పది పరీక్షలకు కూడా హాజరైంది. అయితే జిల్లా పరిపాలన దివ్యాంగుల కోసం ఇచ్చే ప్రత్యేక సదుపాయాలు కల్పించింది.

# మద్యం ధరలకు రెక్కలు



**హైదరాబాద్ :** తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మద్యం ధరలు చివరిసారిగా 2023 మే నెలలో పెంచారు. ఆ తరువాత ఏడాదికిపైగా మద్యం ధరలు స్థిరంగా ఉండటంతో ప్రస్తుతం మరోసారి పెంపునకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మద్యం ధరల పెంపుపై ప్రభుత్వం నియమించిన కమిటీ డిస్టిలరీల ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. ఈ కమిటీలో ఆర్థిక, ఆమోదం, పరిశ్రమ శాఖల అధికారులు ఉన్నారు. ధరల పెంపునకు కారణాలు నివేదించనున్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు, పన్నులు, రవాణా ఖర్చులు అధికమవడంతో ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఏ బ్రాండ్ పై ఎంత ధర ఉండనుంది అంటేమద్యం ధరలు గత రెండేళ్లుగా స్థిరంగా కొనసాగాయి. దీంతో డిస్టిలరీలు నష్టాలు చవిచూస్తున్నాయని తెలుపుతున్నారు. దీంతో వారి ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీకి నివేదించారు. దీనిపై కమిటీ పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా సాధారణ బ్రాండ్ ఫుల్ బాటిల్‌పై రూ.60, ప్రీమియం బ్రాండ్‌లపై రూ.100, హయ్యర్ కేటగిరీ బ్రాండ్‌లపై రూ.120 పెంపు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే డిస్టిలరీల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగానే పెంపు ఉంటుందని సమాచారం. రెండేళ్లకోసారి జరిగే ధరల సవరణ ఈసారి ఆలస్యం అయ్యింది. కాబట్టి రెండు రోజుల్లోనే అధికారిక ప్రకటన వచ్చే సూచనలు ఉన్నాయి.ఈ ధరల పెంపు ప్రజల జీవితంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మద్యంపై ఆసక్తి ఉన్నవారికి ఖర్చు ఎక్కువవుతుంది. అయితే ప్రభుత్వం దీని ద్వారా ఆదాయం పెంచుకోవాలని భావిస్తోంది. గతంలో కూడా ఇలాంటి పెంపులు జరిగాయి. ఈసారి పెంపు మేర తక్కువగా ఉంటే కూడా ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది.అధికారిక ప్రకటన తర్వాత బార్లు, వైన్సులల్లో కొత్త ధరలు అమలవుతాయి. డిస్ట్రిక్ట్‌ల వారీగా మార్కెటింగ్ విభాగం పరిశీలిస్తుంది. ప్రస్తుతం ఈ విషయంపై రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. ప్రతిపక్షాలు దీన్ని విమర్శిస్తున్నాయి. మద్యం ధరల పెంపు రాష్ట్ర ఆర్థికాలకు ఎలా దోహదపడుతుందో చూడాలి.ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వం బీర్ల గరిష్ఠ చిల్లర ధర (ఓఖీఖ)పై సుమారు 15 శాతం పెంపు జారీ చేసింది. దీంతో లైట్ బీర్ దాదాపు రూ.150 నుంచి సుమారు రూ. 180కి పెరిగింది. స్ట్రాంగ్ బీర్ రూ.160 నుంచి దాదాపు రూ.190కి పెరిగింది. మరికొన్ని ప్రీమియం బ్రాండ్లలో ఒక్కో బీర్‌పై సగటున రూ.30 నుంచి 40 వరకు పెంచారు. అయితే మద్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బీర్ల ధరలు పెరుగుతాయా..? చూడాలి.

# గేమ్ ఛేంజర్ కానున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్

**వరంగల్ :** తెలంగాణ పారిశ్రామిక ముఖచిత్రంలో వరంగల్ జిల్లా మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతోంది. గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1,327 ఎకరాల్లో విస్తరించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ 'పీఎం మిత్ర' పథకం కింద బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన ఈ పార్క్‌ను, ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇది కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ఉత్తర తెలంగాణ ఆర్థిక గమనాన్ని మార్చే ఒక గేమ్ ఛేంజర్.కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '5ఎఫ్' విజన్ (ఫార్మ్, ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్) కాన్సెప్ట్‌తో ఈ పార్క్ రూపుదిద్దుకుంది. అంటే పత్తి సాగు చేసే రైతు నుంచి, విదేశీ వీధుల్లో ఫ్యాషన్ దుస్తుల ప్రదర్శన వరకు ఒకే గొడుగు కింద కార్యకలాపాలు సాగుతాయి. ఇందుకోసం కేంద్రం మొదటి దశలో 200 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గడిచిన రెండేళ్లలో పనులు శరవేగంగా పూర్తయ్యాయి.మొత్తం 1,695 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి చెందిన ఈ పార్క్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. పరిశ్రమల కోసం ప్రత్యేకంగా 232/132/33 కేవీ పవర్ సబ్ స్టేషన్లు, 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేశారు. రోజుకు 12 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసేందుకు 5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన 'సీఈటీపీ జీరో లిక్విడ్ డిశ్చార్జ్' ప్లాంట్ ట్రయల్ రన్‌లో ఉంది.ఒకప్పుడు పనుల జాప్యంతో నిరాశ చెందిన స్థానిక యువతకు, రైతులకు ఈ పార్క్ ఇప్పుడు ఆశాదీపంలా మారింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 24,400 మందికి నేరుగా ఉపాధి లభించనుంది. ఇప్పటికే 2 వేల మంది విధుల్లో ఉండగా, రానున్న రోజుల్లో శిక్షణ పొందిన వేలాది మందికి అవకాశాలు దక్కనున్నాయి. ఇప్పటికే గణేశా ఎకో, యంగ్ వన్ వంటి కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ 'కైటెక్స్' కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు 3842 కోట్ల పెట్టుబడులు రాగా, భవిష్యత్తులో ఇది 6వేల కోట్లకు చేరుతుందని అంచనా.2017లో శంకుస్థాపన జరిగినప్పటి నుంచి ఎన్నో ఆటంకాలను దాటుకుని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఓరుగల్లు గడ్డపై అంతర్జాతీయ స్థాయి టెక్స్‌టైల్ హబ్ సాకారమైంది. పార్క్‌లోని 62 శాతం భూములు ఇప్పటికే ఇండస్ట్రీలకు కేటాయించడమే దీనికున్న డిమాండ్‌కు నిదర్శనం. పత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర, స్థానిక యువతకు ఉద్యోగం, విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చే ఎగుమతులు.. ఇలా అన్ని కోణాల్లోనూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తెలంగాణ ప్రగతి చక్రంలో కీలక మైలురాయిగా నిలవబోతోందితెలంగాణ పారిశ్రామిక ముఖచిత్రంలో వరంగల్ జిల్లా మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతోంది. గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1,327 ఎకరాల్లో విస్తరించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ 'పీఎం మిత్ర' పథకం కింద బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన ఈ పార్క్‌ను, ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించ నున్నారు. ఇది కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ఉత్తర తెలంగాణ ఆర్థిక గమనాన్ని మార్చే ఒక గేమ్ ఛేంజర్.కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '5ఎఫ్' విజన్ (ఫార్మ్, ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్) కాన్సెప్ట్‌తో ఈ పార్క్ రూపుదిద్దుకుంది. అంటే పత్తి సాగు చేసే రైతు నుంచి, విదేశీ వీధుల్లో ఫ్యాషన్ దుస్తుల ప్రదర్శన వరకు ఒకే గొడుగు కింద కార్యకలాపాలు సాగుతాయి. ఇందుకోసం కేంద్రం మొదటి దశలో 200 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గడిచిన రెండేళ్లలో పనులు శరవేగంగా పూర్తయ్యాయి.మొత్తం 1,695 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి చెందిన ఈ పార్క్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. పరిశ్రమల కోసం ప్రత్యేకంగా 232/132/33 కేవీ పవర్ సబ్ స్టేషన్లు, 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేశారు. రోజుకు 12 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసేందుకు 5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన 'సీఈటీపీ జీరో లిక్విడ్ డిశ్చార్జ్' ప్లాంట్ ట్రయల్ రన్‌లో ఉంది.ఒకప్పుడు పనుల జాప్యంతో నిరాశ చెందిన స్థానిక యువతకు, రైతులకు ఈ పార్క్ ఇప్పుడు ఆశాదీపంలా మారింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 24,400 మందికి నేరుగా ఉపాధి లభించనుంది. ఇప్పటికే 2 వేల మంది విధుల్లో ఉండగా, రానున్న రోజుల్లో శిక్షణ పొందిన వేలాది మందికి అవకాశాలు దక్కనున్నాయి. ఇప్పటికే గణేశా ఎకో, యంగ్ వన్ వంటి కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ 'కైటెక్స్' కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు 3842 కోట్ల పెట్టుబడులు రాగా, భవిష్యత్తులో ఇది 6వేల కోట్లకు చేరుతుందని అంచనా.2017లో శంకుస్థాపన జరిగినప్పటి నుంచి ఎన్నో ఆటంకాలను దాటుకుని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఓరుగల్లు గడ్డపై అంతర్జాతీయ స్థాయి టెక్స్‌టైల్ హబ్ సాకారమైంది. పార్క్‌లోని 62 శాతం భూములు ఇప్పటికే ఇండస్ట్రీలకు కేటాయించడమే దీనికున్న డిమాండ్‌కు నిదర్శనం. పత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర, స్థానిక యువతకు ఉద్యోగం, విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చే ఎగుమతులు.. ఇలా అన్ని కోణాల్లోనూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తెలంగాణ ప్రగతి చక్రంలో కీలక మైలురాయిగా నిలవబోతోంది.

# మళ్లీ నిరాశేనా....



**హైదరాబాద్ :** తెలంగాణలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. మంత్రివర్గం నుంచి కొందరిని తొలగించే అవకాశం ఉండగా.. కొత్త వారికి సైతం కేబినెట్‌లో అవకాశం లభించనుంది.కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణపై ఫోకస్ చేయనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఖాళీల్లో మరో ఇద్దరు నేతల్ని రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకునేందుకు వీలుంది. ఇందులో ఒక స్థానాన్ని ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించే ఛాన్స్ ఉండటంతో రేసులో బాలూనాయక్, రామచంద్రునాయక్ వంటి నాయకులు ఉన్నారు. మంత్రి పదవి తమనే వరిస్తుందని దీమాగా ఉన్నారు. అయితే రామచంద్రునాయక్‌ను గత ఏడాది డిప్యూటీ స్పీకర్ పోస్టుకు ఖరారు చేసినప్పటికీ శాసనసభలో ఇంకా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయలేదు. ఇక మరో మంత్రి పదవి బెర్త్ కోసం పలువురు నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలకే అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో సీనియర్ నేతలు, పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించే వారి పేర్లను సైతం కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించనుంది. కొందరు మంత్రుల వ్యవహారశైలిపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నందున పార్టీకి సైతం డ్యామేజ్ జరగకూడదని వారిని మార్చాలని రేవంత్ సూచించే అవకాశాలున్నాయి.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి తెలంగాణ క్యాబినెట్‌లో ప్రాతినిథ్యం లేదు. మరోవైపు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, సీతక్క మంత్రులుగా ఉన్నారు. నిజామాబాద్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం క్యాబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారు. ఆయనను మంత్రిగా తీసుకుంటారా లేక ఇదే జిల్లాకు చెందిన పీసీసీ చీఫ్, రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి దక్కుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. అయితే రేవంత్ మాత్రం మహేష్ గౌడ్‌ను పార్టీ పరంగానే ప్రయోజనం కోసం పీసీసీ అధ్యక్షుడిగానే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధించాలంటే మహేష్ గౌడ్ లాంటి నేత పార్టీ సారథిగా ఉండాలని రేవంత్ భావిస్తున్నారు.మంత్రి పదవి కోసం చాలా మంది రేసులో ఉన్నప్పటికీ ప్రత్యేకంగా వినిపించే పేరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడు ఎమ్మెల్యే తనకు ఖచ్చితంగా అవకాశం లభిస్తుందని నమ్ముతున్నారు. అయితే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉండటం మైనస్ అవుతోంది. కుటుంబం నుంచి ఒకే మంత్రి పదవి ఇవ్వాలని, రెండు పదవులు ఇవ్వకూడదని కాంగ్రెస్ హైకమాండ్ అభ్యంతరం తెలుపుతోంది. రేవంత్ రెడ్డి అధిష్టానంతో మాట్లాడి ఒప్పించడం అంత ఈజీ కాదని వినిపిస్తోంది. వీరితో పాటు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, మదన్‌మోహన్ రావు, రామ్మోహన్ రెడ్డి కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారు. ప్రేమ్ సాగర్ రావుకు క్యాబినెట్ హోదాలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. కానీ ఆయన ఇంకా బాధ్యతలు చేపట్టలేదు. మంత్రివర్గ విస్తరణతో పాటు కొన్ని కీలక శాఖల్లో మార్పులు జరగనున్నాయని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డికి అదనపు బారంగా మారిన కీలకమైన హోం శాఖ బాధ్యతను ఒక సీనియర్ మంత్రికి అప్పగిస్తారని పార్టీలోనూ వినిపిస్తోంది. ఇప్పటికే విద్యాశాఖ మంత్రిగా రేవంత్ ఉన్నప్పటికీ.. టెన్త్, ఇంటర్ ఫలితాలు ప్రభుత్వ సలహాదారు కేశవరావు విడుదల చేశారని తెలిసిందే. కేరళ ఎన్నికల ఫలితాల తర్వాతే తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనపై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. కనుక కేబినెట్ విస్తరణకు మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

## రెండు బిల్లుల వ్యతిరేకతే వారికి శాపం

-మొదటిపేజీ తరువాయి

' పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అసోంలో బీజేపీ గెలుస్తోంది. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ ఇక అధికారంలోకి రాదు. రాహుల్ గాంధీని రాజకీయ నాయకులుగా ఆ పార్టీ నాయకులే గుర్తించడం లేదు. దేశ ప్రజలంతా పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలవాలని కోరుకున్నారు. కేరళ, తమిళనాడులో ఆశించిన ఫలితాలే వస్తున్నాయి. ఈ ఫలితాలు కాంగ్రెస్‌తో పాటు, అనేక పార్టీలకు గుణపాఠం అని ఘాటు విమర్శలు చేశారు. మరోవైపు.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..'అసోంలో వచ్చిన తీర్పు బీజేపీ పాలనకు సజీవ సాక్ష్యం. బెంగాల్ ప్రజలకు శుభాకాంక్షలు. తెలంగాణ ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రజలకు సందేశం ఇవ్వడానికి మోదీ రాబోతున్నారు. హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్లలో తప్పకుండా బీజేపీ విజయం సాధిస్తుంది. సౌత్‌లో భవిష్యత్‌లో ఎగిరేది బీజేపీ జెండానే. తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారు' అని వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్ పాలనలో కేరళ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

గుర్తుండిపోతుందని చెప్పారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ప్రజాస్వామ్య విలువలు, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నాయని రేవంత్ పేర్కొన్నారు. గత దశాబ్దంలో ఎదురైన నిరాశ తర్వాత ఇప్పుడు మంచి భవిష్యత్‌కు బాటలు పడుతున్నాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో కేరళ అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ విజయం ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని, భవిష్యత్ రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తుందని స్పష్టం చేశారు.

### తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్

కేరళ విజయంతో తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. కేరళలో విస్తృత ప్రచారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ముట్టతార రోడ్ షోలో బీజేపీ, కేరళ సీఎం పినరయ్ విజయన్‌పై విరుచుకుపడ్డారు. బీజేపీకి పినరయ్ విజయన్‌కు తేడా లేదన్న రేవంత్.. కేరళ ప్రజలు తెలివైనవారు.. సరైన అభ్యర్థులను ఎన్నుకుంటారంటూ పేర్కొన్నారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, అభివృద్ధి తీసుకువచ్చేవారికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సీఎం ప్రచారం చేసిన స్థానాల్లో భారీ మెజారిటీతో ఖణఖీ విజయం సాధించడం పట్ల పలువురు సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నారు.

## బెంగాల్‌లో విజయం సాధించాం..
## తదుపరి లక్ష్యం తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి



కార్యాలయంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా ఎగురుతుందని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజలు మార్పు కోసం చూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ ఒక రాష్ట్రం తర్వాత మరో రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటోందని, ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పురోగతి కోరుకుంటున్న ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సాధ్యమని భావిస్తున్నారని అన్నారు. బెంగాల్‌లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించిందని, తమ పార్టీని ఆదరించినందుకు ఆ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో తదుపరి ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని అన్నారు. దేశంలో బీజేపీ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా, ఆ రాష్ట్ర ప్రజలు తిరిగి తమనే గెలిపిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో కూడిన, అవినీతిరహిత, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ సహా ఇండియా కూటమి పార్టీలను ప్రజలు ఓడించారని అన్నారు. తమిళనాడులో డీఎంకే కూటమికి కూడా ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశం పేరిట రాజకీయాలు చేసే వారికి ప్రజలు సరైన సమాధానం చెప్పారని పేర్కొన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్, ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారని తాజా ఫలితాలను బట్టి తెలుస్తోందని తెలిపారు. మే 10వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఉందని రామచందర్ రావు గుర్తు చేశారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభకు రెండు లక్షలమంది హాజరవుతారని రాష్ట్ర నాయకులు భావిస్తున్నారు. ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## జనాగ్రహసభ పేరుకు
## పీఎంవో ఆక్షేపణ

**హైదరాబాద్ :** దేశ ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోదీ తొలిసారిగా తెలంగాణ గడ్డపై అడుగుపెడుతున్నారు. ఈ నెల 10న జరగనున్న ఈ పర్యటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకవైపు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.. మరోవైపు రాజకీయ వ్యూహప్రతివ్యూహాల మధ్య ఈ పర్యటన సాగుతోంది. అయితే, పర్యటనకు ముందే చోటుచేసుకున్న ఒక అనూహ్య పరిణామం రాష్ట్ర బీజేపీని ఇరకాటంలో పడేసింది.మే 10వ తేదీన హైదరాబాద్ చేరుకోనున్న ప్రధాని మోదీ, రాష్ట్ర రాజధానితో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే లైన్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణం, మరికొన్ని మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులను ఆయన ప్రారంభించనున్నారు. ప్రధాని హోదాలో వస్తున్న మోదీ పర్యటనను అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు బీజేపీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ముఖ్యంగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణకు వస్తుండటంతో, ఈ పర్యటన ద్వారా రాష్ట్రంపై కేంద్రానికి ఉన్న చిత్తశుద్ధిని చాటిచెప్పాలని బీజేపీ నేతలు భావించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ లక్ష్యంగా ఈ పర్యటనను భారీ రాజకీయ వేదికగా మార్చుకోవాలని రాష్ట్ర బీజేపీ శాఖ వ్యూహం రచించింది. ఇందులో భాగంగా ప్రధాని పాల్గొనే బహిరంగ సభకు 'ప్రజాగ్రహ సభ' అని నామకరణం చేసింది. గత ప్రభుత్వాల వైఫల్యాలను, ప్రస్తుత ప్రభుత్వ లోపాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ పేరును ఖరారు చేశారు. అయితే, ఈ పేరుపై ప్రధానమంత్రి కార్యాలయం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్న ప్రధాని పాల్గొనే సభకు రాజకీయ సభలలాగా 'ప్రజాగ్రహ సభ' అనే పేరు పెట్టడం సముచితం కాదని పీఎంఓ స్పష్టం చేసింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలతో ముడిపడి ఉన్న పర్యటనలో ఇటువంటి పేర్లు ప్రోటోకాల్ కు, సందర్భానికి విరుద్ధమని సూచించడంతో రాష్ట్ర బీజేపీ నేతలు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. పీఎంఓ ఆదేశాలతో చేసేదేమీ లేక 'ప్రజాగ్రహ సభ' అనే పేరును తక్షణమే ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు.పేరు మార్చినప్పటికీ, ప్రధాని మోదీ పర్యటన రాజకీయ ఉద్దేశం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్ కు అడ్డుకట్ట వేయడం, అదే సమయంలో కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపడం మోదీ ప్రసంగం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తెలంగాణ బీజేపీ నేతలు చెప్తున్న దాని ప్రకారం.. మోదీ తన ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను వివరిస్తూనే, స్థానిక రాజకీయ పరిస్థితులపై తనదైన శైలిలో విమర్శలు చేసే అవకాశం ఉంది. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా జన సమీకరణ చేసే పనిలో రాష్ట్ర బీజేపీ నాయకత్వం నిమగ్నమైంది.మొత్తానికి ప్రధాని మోదీ మే 10 పర్యటన అభివృద్ధి, రాజకీయాల కలయికగా సాగనుంది. సభ పేరు మార్పు వ్యవహారం కొంత చర్చకు దారితీసినప్పటికీ, ప్రధాని ఇచ్చే సందేశం తెలంగాణ భవిష్యత్తు రాజకీయాలపై ఎటువంటి ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## సంపాదకీయం

# ఓటర్ విలక్షణ తీర్పు


అధికారంలో ఉన్న పార్టీలు.. అభివృద్ధిని చేసి చూపించాలి. అంతేగానీ.. సంక్షేమ పథకాలు ఇస్తే సరిపోదు. ప్రజలు అలాంటి పార్టీలను తిరస్కరిస్తున్నారు బెంగాల్‌లో మోదీ ఎన్నికలకు ముందు.. మహిళల అకౌంట్లలో మనీ వేశారు. దాంతో మహిళల ఓట్లు తమకే అనుకున్నారు. అడ్డంగా ఫెయిల్ అయ్యారు. ఏపీలో వైసీపీ కూడా పథకాల ద్వారా గెలుస్తామని అనుకుంది. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. తమిళ నాడులో డీఎంకే కూడా ఇలాగే దెబ్బైపోయింది. తెలంగాణలో బీఆర్ఎస్ కంటే.. ఎక్కువ పథకాలను ప్రకటించిన కాంగ్రెస్‌ని ప్రజలు గెలిపించారు. ఏపీలోనూ అదే జరిగింది. ప్రజలు పథకాలు ఎవరైనా ఇస్తారు.. ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ఓటు అంటున్నారు. అదే సమయంలో.. పథకాలు మాత్రమే ఇస్తే, అలాంటి పాలనకు స్వస్తి పలుకుతున్నారు. అందువల్ల ఓటర్లను తక్కువ అంచనా వేసే పార్టీలకు షాకులు తప్పట్లేదు. తాజా ఫలితాలు ఇదే తెలియజేస్తున్నాయి. ప్రతీ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉంటాయి. అవి జాతీయ పార్టీలను ఎట్టి పరిస్థితుల్లో అధికారానికి రానివ్వకుండా చూసుకుంటాయి. కానీ.. కొన్నేళ్లుగా ఈ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా కేంద్రంలో నరేంద్ర మోదీ సారథ్యంలో బీజేపీ, ఎన్డీయే సర్కార్ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రాంతీయ పార్టీలు గల్లంతవుతున్నాయి. ఇందుకు బీజేపీ వ్యూహాలు ఒక కారణమైతే, ఆ పార్టీల స్వయంకృత అపరాధాలు మరో కారణం. జమ్మూకాశ్మీర్‌లో ఎన్సీ, హర్యానాలో ఒడిశాలో బిజూ జనతాదళ్, పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, బెంగాల్‌లో తృణమూల్, కర్ణాటకలో జేడీఎస్, మహారాష్ట్రలో శివసేన ఇలా ఎన్నో ప్రాంతీయ పార్టీలు.. తమ ఉనికిని కోల్పోతున్నాయి. అధికారానికి దూరమై, కనీసం ప్రతిపక్షాలుగా కూడా ప్రభావం చూపలేకపోతున్నాయి. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ప్రభావం చూపలేకపోతోంది. మరికొన్ని సందర్భాల్లో.. బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలు బలహీనపడుతున్నాయి. ఇక్కడ బీజేపీ తన ఎదుగుదలకు పునాదిని నిర్మించుకుంటోంది. అది ఆ పార్టీలకు సమస్య అవుతోంది. కచ్చితమైన విధానాలు, సిద్ధాంతాలు, పట్టుదల, బలమైన వ్యూహాల వంటివి కమలం ఎదుగుదలకు కారణం అవుతున్నాయి. మొన్నటిదాకా బీహార్‌లో బలంగా ఉన్న జేడీయూ.. ఇప్పుడు బీజేపీకి అధికారాన్ని అప్పగించుకుంది. ఐతే.. సౌత్‌లో మాత్రం బీజేపీ పెనట్రేట్ అవ్వలేకపోతోంది. కర్ణాటక తప్పితే.. మిగతా రాష్ట్రాల్లో ప్రభావం చూపలేకపోతోంది. భాషా ప్రాంతీయతా భావం ఇక్కడ బలంగా ఉండటం కమలానికి సవాల్ అవుతోంది. అయినప్పటికీ.. దేశవ్యాప్తంగా ఆ పార్టీ విస్తరిస్తున్న తీరు మాత్రం.. సంచలనమే.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఒక కొత్త విషయాన్ని గ్రహించవచ్చు. ఏపీలో జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చెయ్యకుండా.. టీడీపీతో కూటమిగా పోటీ చేసి.. గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ పొత్తు వల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలలేదు. కానీ తమిళనాడులో విజయ్ ఇలా చెయ్యలేదు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదు. దాంతో.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలినా.. ఎక్కువ ఓట్లు తనకే దక్కేలా చేసుకున్నారు. ఫలితంగా సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఇప్పుడు టీవీకే అవతరించింది. మెజార్టీ మార్క్ రాకపోయినా.. మరో 10 సీట్లతో పవర్ లోకి వచ్చేయవచ్చు. ఇందుకోసం చిన్న చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకోవచ్చు. ఇలా ఒంటరిగా పోటీ చేసి బలమైన పార్టీగా ఎదగడం వల్ల ఇప్పుడు టీవీకే.. సొంతంగా అధికారంలోకి వచ్చే పరిస్థితిని తెచ్చుకుంది. ఈ ఛాన్స్ జనసేన తెచ్చుకోలేకపోయింది. ఏపీలో ఇప్పుడు జనసేన.. రెండో పెద్ద పార్టీగా ఉంది. కానీ.. టీడీపీతో పోల్చితే.. జనసేనకి ఉన్నవి 21 సీట్లే. నెక్ట్స్ ఎన్నికల్లో ఆ పార్టీ బలంగా ఎదగాలంటే.. ఒంటరిగా పోటీ చెయ్యాల్సి ఉంటుంది. కానీ.. 15 ఏళ్లు పొత్తుతోనే వెళ్తామని చాలా సార్లు డీసీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. అలా పొత్తుతో వెళ్లినంతకాలం.. జనసేన ఎదిగే అవకాశాలు ఉండవు. సీట్ల సర్దుబాటులో.. కొన్ని సీట్లతోనే సర్దుకోవాల్సి ఉంటుంది. అలాగే పవన్ కళ్యాణ్ సీఎం అయ్యే చాన్స్ కూడా మిస్సవుతుంది. అందుకే విజయ్.. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా.. ఇప్పుడు సీఎం అయ్యే ఛాన్స్ పొందారు. ఇదే జనసేనకి మైనస్ అవుతుంటే.. విజయ్‌కి ప్లస్ అయ్యింది. అఫ్‌కోర్స్ తమిళ పాలిటిక్స్ వేరు, మన ఏపీ పాలిటిక్స్ వేరు.. కానీ పరిస్థితులు అలా అయ్యాయని అనుకోవచ్చువిజయ్ వంటి కొత్త నాయకుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టడం, ఆయన పార్టీకి వచ్చిన ఆధిక్యాలు చూస్తే, సహజంగానే అందరి దృష్టి పడింది. దీని నుంచి అనుభవజ్ఞులైన నాయకులు సైతం గమనించగల కొన్ని విస్తృత రాజకీయ పాఠాలు ఉన్నాయి.ముఖ్యమైన పాఠాలలో ఒకటి కథనం, భావోద్వేగ అనుబంధ శక్తి. విజయ్ పట్ల ఆదరణకు కారణం, సంవత్సరాల తరబడి జాగ్రత్తగా తీర్చిదిద్దుకున్న తెరపై ఆయన ఉనికి. ఇది పెద్ద సంఖ్యలో మద్దతుదారులతో ఒక సిద్ధమైన భావోద్వేగ బంధంగా రూపాంతరం చెందింది. సినిమాల్లో ఆయన చెడును ప్రశ్నించే ధోరణి.. ప్రభుత్వాలకు ముఖ్యంగా బీజేపీకి వ్యతిరేకంగా నడుచుకునే ధోరణి.. ప్రాంతీయ తత్వం, ద్రవిడ వాదాన్ని బలపరిచింది. బీజేపీని వ్యతిరేకించేవారికి.. విజయ్ బలమైన సపోర్టర్‌గా నిలిచాడు.మరొక అంశం ప్రసంగాలు. విజయ్ ప్రసంగాలన్నీ దూకుడుగా, సూటిగా, సుత్తిలేకుండా సాగాయి. అలాగే.. ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోశాయి. పూర్తిగా డీఎంకేని బలంగా టార్గెట్ చేశారు. దాంతో డీఎంకేని వ్యతిరేకించేవారికి.. విజయ్.. బలమైన ఆల్టర్నేట్‌గా కనిపించాడు. అదే సమయంలో అన్నాడీఎంకే.. అంతర్గత కల్లోలాలతో.. బలమైన నాయకత్వాన్ని ప్రజలకు చూపలేకపోయింది. దీంతో.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు.. టీవీకేకి షిఫ్ట్ అయ్యింది.మన తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు.. ఓట్లు వేస్తారనే గ్యారెంటీ లేదు. ఈ కారణంగానే ఇదివరకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. రెండుచోట్ల పోటీ చేసి కూడా ఓడిపోయారు. ఆ తర్వాత ఈ లోటును గుర్తించిన ఆయన.. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. అభిమానులను.. అభిమానం కాదు.. ఓటు వెయ్యాలి అని పదే పదే చెప్పడం వల్ల.. 100 శాతం స్ట్రైక్ రేటును సాధించగలిగారు. తమిళనా డులో తీరు వేరు అక్కడి ప్రజలు.. సినీ నేతలను విపరీతంగా అభిమానిస్తారు. అందువల్ల ఎన్నికల్లో పాల్గొనగానే.. బలంగా గెలిపిస్తారు. ఇది విజయ్‌కి బాగా సెట్ అయ్యింది.విజయ్ ఈ గెలుపు.. 27 నెలలది మాత్రమే కాదు. కొన్నేళ్లుగా ఆయన నిర్మించుకున్న అభిమాన సౌధానికి ఇది ప్రతిఫలం లాంటిది. బీజేపీకి వ్యతిరేకంగా ఆయన వినిపించిన వాణికి ఇది ప్రాంతీయ భాషా సపోర్టర్ల నుంచి వచ్చిన సపోర్టు లాంటిది. ఇలా విజయ్ వ్యక్తిత్వం, నాయకత్వం, మాట్లాడే తీరు, నడుచుకునే వ్యవహార శైలి అన్నీ కలిసి.. ఈ విజయం దక్కేలా చేశాయి. మరో వైపు 2024 లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ మార్క్ రాక, 240 సీట్లకే పరిమితమైన బీజేపీ.. ఆ తర్వాత పుంజుకున్న విధానం ఓ చరిత్ర. వరుసపెట్టి మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ ఇలా చాలా రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తూ.. ఇప్పుడు 42 లోక్ సభ స్థానాలున్న బెంగాల్‌ని తమ సొంతం చేసుకుంది. అలాగే.. అసోం, పుదుచ్చేరిలో పట్టు నిలుపుకుంది. ఇది బీజేపీకి పెద్ద బూస్ట్. కమలానికి ఇదెలా సాధ్యమవుతుంది అంటే.. సింపుల్ ఆన్సర్ ఉంది. మిషన్ మోడ్. మిగతా పార్టీలు ఎన్నికలు వచ్చినప్పుడే.. మిషన్ మోడ్‌లో ఉంటాయి. బీజేపీ అలా కాదు.. ఎప్పుడూ అలాగే ఉంటుంది. చిన్న ఎన్నికను కూడా ఆ పార్టీ తేలిగ్గా తీసుకోదు. దేశమంతా తామే విస్తరించాలనే బలమైన కోరిక ఆ పార్టీని ముందుకు నడిపిస్తోంది. దానికి తోడు బలమైన సైద్ధాంతిక పునాది, హిందుత్వ వాదం, దేశభక్తి.. ఇవన్నీ కలిసి.. ఆ పార్టీని మిషన్ మోడ్‌లో ఉంచున్నాయి. వీటికి తోడు ప్రధాని మోదీ, అమిత్ షా ద్వయం.. నిరంతరం వ్యూహాలు రచిస్తూ.. పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారు. నెక్ట్స్ తెలంగాణపై కమలం ఫోకస్ ఉండటంతో.. ఇక్కడి స్థానిక పార్టీల్లో ఇది కొంత కలవరం కలిగించే అంశంగా చెప్పుకోవచ్చు. ఐతే.. తెలంగాణలో బీజేపీ ఎదగగలదా అనేది అప్పుడే చెప్పలేం. ప్రస్తుతానికి తెలంగాణలో ఆ పార్టీ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ తర్వాత మూడో స్థానంలో ఉన్నట్లు కనిపిస్తోంది. అందువల్ల టాప్‌కి చేరడం అంత తేలిక కాదు, అలాగని అసాధ్యమూ కాదు. ఇకపై తెలంగాణ పాలిటిక్స్ మరింత ఉద్ధృతంగా ఉండటం ఖాయమనుకోవచ్చు.

# అందమైన నివాసం



మనిషికి ఆకాశంలోకి ఎగరాలన్న కాంక్ష పుట్టించేది పక్షి కాదు, తారలు కూడా కాదు, చదమామ! కథలు వినాలన్న ఆసక్తి పుట్టించడంలో నానమ్మ పాత్ర ఎంతో చందమామదీ అంతే. చందమామే ఒక కథ. ఒక కవిత కూడా. ఒక అందమైన స్త్రీ ఎలాంటి కవితావేశాన్ని కలిగిస్తుందో, నిండు చందమామ అలాంటి భావావేశాన్ని పుట్టిస్తుంది. అందుకే చందమామను తన అక్షరాల్లోకి ఒడిసిపట్టని భావకవులు ఉండరు. అసలు ఏ కవికైనా తన తొలి కవితకు సరంజామా ఇవ్వగలిగేది చందమామ కాక ఇంకేమిటి? అది మనిషికి ఎంత దూరమో అంత దగ్గర. ఈ నట్టనడి ఎండల్లో చంద్రుడి తలంపే మనకు చల్లని గొడుగు. 'నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు' అని తిలక్ అన్నప్పుడు ఈ వాక్యానికి అందం అందమైన ఆడపిల్లల వల్లే రాలేదు; వాళ్లు వెన్నెల్లో ఆడుకోవడం వల్ల వచ్చింది. చంద్రుడిని తలుచుకుంటేనే ఒక నెమ్మది, ఒక ప్రశాంతత, ఒక రహస్యోద్వేగం. అని మనిషిని మెలకువలోంచి కలల్లోకి మేలుకొలిపే మార్మిక మంత్రదండం. ఒంటరి ప్రయాణీకుడికి చందమామే దారి దీపం. అనంత చీకటిమయ ఆకాశాన్ని సజీవ మూర్తిగా నిలబెట్టేది దానికి రెండో కన్నుగా ఉండే చందమామే. పౌర్ణమికి దినదిన ప్రవర్ధమానమవుతూ, అమవసకు అంతా కోల్పోయినట్టవుతూ మనిషి జీవిత చక్రాన్ని ఇది గుర్తుచేస్తుంది. అన్ని మతాల్లోనూ, సంస్కృతుల్లోనూ చంద్రుడి చుట్టూ ముడివడి ఎన్నో పండుగలున్నాయి. అసలు శరదృతువులో పౌర్ణమిని చూడటమే ఒక పండుగ! చైనా భావకవితోద్యమానికి మార్గదర్శిగా చెప్పే లీ తై--పో క్రీ.శ. 699--705 ప్రాంతంలో జన్మించాడు. పదేళ్లకే కన్‌ఫ్యూసియస్ పుస్తకాలన్నీ చదివేశాడు. దేశమంతా తిరిగాడు. రాజప్రాసాదాల్లోనూ జీవించాడు, గుహల్లోనూ నిద్రించాడు. మద్యం, మగువ, కవిత్వం ఆయనకు ప్రాణాధారం. వెనుక సంచీలో పుస్తకాలు, అంగీ మడతలో గుప్తంగా పిడిబాకు, అరచేతిలో సిద్ధంగా కవిత-- ఇదీ ఆయన వేషం. ఒకరోజు తాగిన మత్తులో సరస్సులోని చంద్రుడి బింబాన్ని కౌగిలించుకోబోయి మరణించాడని చెబుతారు. ఎలాంటి భావకవి! ర్యోకన్ తైగు అనే జెన్ గురువు గుడిసెలోకి ఒక దొంగ వచ్చాడట. తన దుస్తులు సహా దొంగకు ఒలిచి ఇచ్చేశాడు గురువు. దొంగ వెళ్లిపోయిన తర్వాత, ఒంటి మీద నూలుపోగైనా లేకుండా నిండుగా వెలుగుతున్న చందమామను కిటికీలోంచి చూస్తూ కూర్చున్న గురువు, అంతటి అందమామను దొంగకు ఇవ్వలేకపోయినందుకు నొచ్చుకున్నాడట! దొంగలు మన దగ్గరినుంచి ఎత్తుకెళ్లలేనిది మన విద్య, వివేకాలనే కాదు, మనకున్న చందమామను కూడా! ఒక్క చంద్రుడుని నిండుగా ఆనందించగలిగే హృదయముంటే ఎన్ని పూటల భోజనానికి పడే ఆరాటం తప్పుతుంది! ఇటాలో కాల్వీనో కథా ప్రపంచంలోనైతే చందమామ మీదికి నిచ్చెన వేసుకుని ఒక్క గెంతులో ఎక్కేయొచ్చు. అక్కడి మీగడ చిక్కదనపు పాలను లోడుకోవచ్చు. దానికి చేయవలసిందల్లా పొక్కులుగట్టిన చందమామ ఉపరితలం మీదుండే పొలుసులను కొద్దిగా జరిపి అక్కడ గరిట పెట్టడమే! గ్రీకు ప్రకృతి దేవత మీదుగా నామకరణం చేసి, చంద్రుడి మీదకు 'నాసా' పంపిన వ్యోమనౌక ఆర్టెమిస్--2 ఏప్రిల్ 1--11 వరకు తిరుగాడి భూమ్మీదకు తిరిగొచ్చింది. భూమి నుంచి అంతరిక్షంలోకి సుదూరం పయనించి గతంలోని 'అపోలో' రికార్డును ఇది బద్దలుకొట్టింది. అన్నట్టూ అపోలో, ఆర్టెమిస్ గ్రీకు పురాణంలో కవల సోదరీమణులు. మొదలైనప్పటినుంచీ తిరిగొచ్చేదాకా 6,95,081 మైళ్లు ప్రయాణించిన ఆర్టెమిస్--2 అంతరిక్షంలోకి సుదూరంగా వెళ్లే వ్యోమగాములకు అవసరమైన వ్యవస్థలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదోనని నిర్ధారించేందుకు ఉద్దేశించినది. వస్తూవస్తూ సాక్ష్యంగా కొన్ని ఫొటోలను తెచ్చింది. వాటిని చూస్తే, చంద్రుడి మీద వెన్నెల మీగడలు ఏమీ లేవని తెలియడం ఒకింత కాల్పనిక నిరాశ. ఇది మామూలు భూమిలానే ఉందని తెలియడం ఒక వాస్తవం. కానీ చంద్రుడిపై మనుషులు దీర్ఘకాలంగా నివసించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు కావడం సాంకేతిక సంభ్రమం.

# తొలినాటి సంద్రాలు



కథాసాహితి భారతీయ భాషలకు అంత అపరిచితమైందేం కాదని ఇంతకుముందోసారి అనుకున్న మాటేగా! మన దేశంలో నాలుగైదు వేల సంవత్సరాలుగా కావ్యేతిహాసాలు, మహాకావ్యాలు, కథాకావ్యాలు, అనగనగా కథలూ, పేదరాశి పెద్దమ్మ కథలూ, పుక్కిట పురాణాల్లాంటి సాహిత్య రూపాలు విస్తృతంగా ఉండేవి. సామాన్య శకానికి పూర్వం 24 వందల సంవత్సరాల కిందట కూడా కథన రూపాలు అస్తిత్వంలో ఉన్నాయంటారు. ఎటొచ్చీ, ఇప్పుడు మనకు తెలిసిన కథానికలు వేరు- ఆనాటి కథనాలు వేరు! సామాన్యశకం తర్వాత సాహిత్య చరిత్రలు అరకొరగానైనా లెక్కతేలిన తర్వాత, తెలుగు కథా కావ్యాకాశంలో, రవ్వల్లా తళుక్కున మెరిసే రచనలూ కొన్ని పుట్టుకొచ్చాయి. తాము తిక్కనకు ప్రత్యక్ష శిష్యులమని చెప్పుకున్న పదమూడో శతాబ్దినాటి మూలఘటిక కేతన, మారన-వారి సమకాలికుడే అయిన మంచన తదితరులు కథాకావ్యాలు రాసిన వారిలో ప్రముఖులు. మరో రెండు శతాబ్దాల నాటివాడైన జక్కన 'విక్రమార్క చరితం' కూడా కథాకావ్యమే. ఆ మాటకొస్తే శ్రీనాథుడి 'శృంగార నైషధం' మొదలుకుని ప్రబంధాలన్నీ కథాకావ్యాలే! అయితే వాటిల్లో కథకు చిన్నపీట వేసి, కవిత్వకళకే పెద్దపీట వేశారు మనవాళ్లు. అటు పడమటి ప్రపంచంలోనూ అదే 'కథ'. పదమూడు, పద్నాలుగు శతాబ్దాల నాటి 'రాబిన్‌హుడ్', 'విలియమ్ టెల్' కథలూ, పదహారో శతాబ్దినాటి దక్షిణ యూరోపియన్ మట్టివాసనలతో గుబాళించే పికారెస్క్యూ కథలూ, తమిళంలో మళైకళ్ళన్ (కొండ దొంగ) కథలూ, తెలుగులో 'ఆకాశరామన్న' కథలూ, హిందీలో 'సుల్తాన్ డాకూ' కథలూ అలాంటి తారలే! ఇక, కాశీమజిలీ కథలు సరేసరే! వాటి గొప్పతనాన్ని గౌరవిస్తూనే ఓ నిష్ఠుర సత్యం చెప్పుకోక తప్పదు. ఆధునిక కథానిక రూపురేఖలు తీర్చిదిద్దడంలో ఈ కథాకావ్యాల పాత్ర దాదాపు శూన్యం. కథానిక వస్తురూపాలూ, శిల్పంలో నగిషీలు మొనతేరడంలో ప్రధానపాత్ర పోషించిన ఇతర ప్రక్రియల విషయానికి వస్తే, నూరేళ్ల కిందట నిర్దిష్ట రూపం తీసుకున్న చిన్నకథ, పెద్దకథ తదితరాలను ప్రస్తావించాల్సి ఉంటుంది. అయితే ఈ సాహిత్య ప్రక్రియల విషయంలో గందరగోళానికి ముఖ్యకారణం నామకరణలో చోటుచేసుకున్న చిందరవందరలే. ఉదాహరణకి, చిన్నకథలుగా ప్రసిద్ధమైన కళాఖండాల్లో ఎక్కువ భాగం కథానికలు కావు-'వడ్ల గింజలు', 'మార్గదర్శి', 'బ్రాహ్మణాగ్రహారం' లాంటివైతే పేరుకు మాత్రమే చిన్నకథలు! పందొమ్మిదో శతాబ్ది చివర్లో వచ్చిన 'తెలుగు జనానా', 'హిందూ సుందరి', ఇరవయ్యో శతాబ్ది మొదట్లో వచ్చిన 'ఆంధ్రభారతి' లాంటి పత్రికల్లో అచ్చయిన కథానికలు, కథాకావ్యాలు ఈ క్రమాన్ని పైమెట్టుకు చేర్చాయి! 1947కు ముందే, ఇలాంటివి ఇరవయ్యొక్క పత్రికలు ఉండేవని పరిశోధకులు లెక్క తేల్చారు. ఆ పత్రికలూ, వాటిల్లో వచ్చిన రచనలూ కథానిక ప్రక్రియను తీర్చిదిద్దిన వాచకాల్లాంటివి. అలాంటి పత్రికల్లోనే భండారు అచ్చమాంబ కథలు దాదాపు డజను వరకూ, గురజాడ కథానికలు కనీసం రెండు అచ్చయ్యాయి. 1910లోనే కొమర్రాజు వెంకట లక్ష్మణరావు- క. రామానుజరావు అనే కలం పేరుతో-రాసిన కథానిక 'ఎద్దుల బేరం' కూడా అచ్చయింది. 'ఆంధ్రభారతి'లోనే మాడపాటి హనుమంతరావు రాసిన అనువాద కథానిక 'హృదయశల్యము' 1912లో అచ్చయింది. 'ఆంధ్రుల సాంఘికచరిత్ర'మనే చరిత్రాత్మక చరిత్ర గ్రంథాన్ని రాసిన సురవరం ప్రతాపరెడ్డి 'మొగలాయీ కథలు', 'వింత విడాకులు' లాంటి కథానికలు రాసిన సంగతి చదువుకున్న వారికి చాలామందికి తెలుసు. హిందూ స్త్రీ పునర్వివాహం విషయంలో-చట్టవిరుద్ధం కాని పద్ధతిలో- కమలమ్మ అనే క్లయింట్‌ను ఓ న్యాయవాది ఎలా చమత్కారంగా గట్టెక్కించాడో చెప్పిన కథానిక 'వింతవిడాకులు' స్వయంగా న్యాయవాదయిన ప్రతాపరెడ్డికి చట్టాల అంతరార్థాలకు ఎలా భాష్యం చెప్పాలో బాగా తెలియడంలో వింతేముంది?! 1922లో తాము మొదలుపెట్టిన సాహిత్యపత్రికలో, ఒద్దిరాజు సోదరులు (సీతారామచంద్రరావు, రాఘవరంగారావు) కనీసం మూడు కథానికలు ('రక్తమూల్యము', 'అదృశ్య వ్యక్తి', 'నటి' రాసినట్లు) తెలుస్తోంది. ఎటొచ్చీ, ఈ కథానికలకు అప్పట్లో ఆ 'పేరు' వాడుకలో లేదు! మాటలకు అర్థాలు, ధ్వన్యాశ్రయాలు కావు- అవి భావాలను ఆశ్రయించుకుని ఉంటాయంటారు పెద్దలు. తొలితరం తెలుగు సాహిత్య పత్రికల సంపాదకుల్లో వీరేశలింగం స్ఫూర్తిగా కలంపట్టిన వెంకటశివుడు ఆ కాలంలోనే ఆంగ్లంలో ఎమ్మే చేసి అధ్యాపకుడిగా పనిచేసినవారు. భండారు అచ్చమాంబ కథానికలను తొలిసారి అచ్చువేసి, లోకానికి పరిచయం చేసింది ఆయనే. అచ్చమాంబ తొలి కథలను అచ్చువేసిన మరో పత్రిక 'హిందూ సుందరి'. ఈ పత్రిక విశిష్టత ఏమిటంటే, నలభైయ్యేళ్లు నడిచిన ఈ పత్రిక పేరులోనే ఉన్నట్లుగా పాఠకురాళ్లను ఉద్దేశించి రూపొందింది. దానికి ఎడిటర్లు మొసలికంటి రామాబాయమ్మ-వెంపటి శాంతాబాయమ్మ. చరిత్ర మూలమలుపు తిరిగే ముందు పదిసార్లు ఆలోచిస్తుందేమో కానీ, ఆ తర్వాత దానికి జంకుండదు! అందుకే పులుగుర్త లక్ష్మీనరసమాంబ, వింజమూరి వెంకటరత్నమ్మ, కళ్లేపల్లి వెంకటరమణమ్మ తదితర సంపాదకురాళ్లు ఒకరి వెనుక ఒకరుగా పత్రికా రంగంలోకి ప్రవేశించారు. గృహిణులు అప్పుడప్పుడే కథానికలూ, వ్యాసాలూ చదవటం మొదలుపెట్టిన యువపాఠకుల కోసం ఉద్దేశించిన పత్రికలకు రూపురేఖలు దిద్దిన ఆ తరం రాయసం, కాశీనాథుని, ముట్నూరి, అయ్యంకి, గాడిచర్ల తదితరుల కృషి గురించి పత్రికలకూ-పుస్తకాలకూ ఎక్కి, చరిత్రగా స్థిరపడింది. అయితే, తెలంగాణ ప్రాంతంలో అలాంటి కృషే చేసిన సురవరం, ఒద్దిరాజు, శబ్నవీసు, వట్టికోట, ఆదిరాజు, బుక్కపట్నం, దేవులపల్లి (రామానుజరావు) తదితరుల కృషి ప్రాచుర్యంలోకి రాలేదు. 1910కి ముందు వెలువడిన 92 తెలుగు కథానికలను రాసిన తొలితరం కథానికల రచయితల జాడ తీసి పుణ్యం కట్టుకున్న పరిశోధక రచయిత వి.వి.న.మూర్తి. బుద్ధిరాజు ఈశ్వరప్ప పంతులు లాంటి విశిష్టమైన రచయిత పేరు 'దిద్దుబాటలు' వల్లనే వెలుగులోకి వచ్చింది. తెలంగాణ ప్రాంతంలో తెలుగు సాహిత్య ప్రస్థానం తీరుతెన్నులను ప్రభావితం చేయడంలో ఒద్దిరాజు సోదరులు లాంటివాళ్ల కృషిని గ్రంథస్థం చేసినవాళ్లలో ముఖ్యుడు 'కవిలె' సంగిశెట్టి శ్రీనివాస్. ఇకపై, ఈ పరిశోధన పేర్ల తేదీల వేటగా కాకుండా నిలువుకోత విశ్లేషణగా సాగటం ఈనాటి చారిత్రక అవసరం!

# పిఏసిఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

**ప్రభుత్వ కేంద్రలలోనే రైతులకు గిట్టు బాటు ధర**
**దళారులను నమ్మి మోసపోవద్దు**
**కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో స్థానిక రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతే దేశానికి వెన్నెముక అని పేర్కొంటూ, రైతు కష్టానికి తగిన గౌరవం దక్కాలంటే పంటకు సరైన ధర లభించడం అత్యంత అవసరమని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు మధ్యవర్తుల దోపిడీకి గురి కాకుండా నేరుగా ప్రభుత్వానికి తమ మొక్కజొన్నను విక్రయించే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు పంట కొనుగోలు జరుగుతుందని హామీ ఇచ్చారు. రైతులు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పంటను తీసుకురావాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ



రెడ్డి అన్నారు. మొక్కజొన్న కేంద్రం ప్రారంభంతో పరిసర గ్రామాల రైతులకు గణనీయమైన ఉపశమనం లభించనుందని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తికి మెరుగైన ధర పొందడంతో పాటు రవాణా ఖర్చులు తగ్గి సమయం ఆదా అవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్ , భూపతి రెడ్డి, పర్వత్ రెడ్డి, మోతిలాల్ నాయక్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కి ఆహ్వాన పత్రిక



**శ్రీకట్ట మైసమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం.**
**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు, చింతకుంట విజయ రమణారావు.**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని, ఎల్లమ్మ చెరువు సమీపంలోని మినీ ట్యాంక్ బ్యాండ్, శ్రీశ్రీ కట్టమసమ్మ తల్లి,ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవం గురువారం నిర్వహిస్తున్నందున ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావును, మర్యాదపూర్వకంగా కలిసి , కార్యక్రమానికి, హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందించారు. అమ్మవారికి, పట్టు వస్త్రాలు, పండ్లు పువ్వులు, ఎమ్మెల్యే చేతుల మీద అందజేయడం జరుగుతుంది అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విజయ రమణారావు కలిసిన వారిలో నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్, దొడ్డుపల్లి జగదీష్, కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బూతగడ్డ సంపత్, రజక సంఘం పట్టణ అధ్యక్షులు, బొడ్డుపల్లి రామ్మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, ముక్కెర రాజేశం తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక మహమ్మదబాద్ లో ఘనంగా నిర్వహించారు



**మట్టి ఆరోగ్యంపై అవగాహన -- రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల గురించి వివరణ**

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:

మండలంలోని వివిధ రైతు వేదికలలో ఈ రోజు "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి (ఏవో) శ్రీ నరేందర్ మహమ్మదాబాద్ సర్పంచ్ రామ్ లాల్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు మట్టి ఆరోగ్య నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మట్టి పరీక్షలు చేయించుకొని, అందిన నివేదికల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంట దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల మట్టి నాణ్యత తగ్గుతుందని, సమతుల్య ఎరువుల వినియోగం మరియు సేంద్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. అలాగే, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్డుల ద్వారా భూమిలోని పోషకాల స్థితి తెలుసుకొని, శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కె ఎం. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ, నంచర్ల గ్రామ సర్పంచ్ గాయత్రీ దేవి, చిన్నయపల్లి సర్పంచ్ శ్రీనివాస్, కశీచన పల్లి సర్పంచ్ రాజ శేఖర్, గిరిధర్ రెడ్డి, మైబయ్య, గోపాల్, కేశవులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పవన్, నిఖిత, మౌనిక, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ కార్యకర్త కి పరామర్శ




**అన్ని విధాలుగా అండగా ఉంటా రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి నియోజక వర్గం లోని తలకొండపల్లి మండల బీఆర్ఎస్ కార్యకర్త, రాష్ట్ర మిషన్ భగీరథ వై వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ అభిమాని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు తుడుం శ్రీశైలం కిడ్నీ స్టోన్స్ తో బాధపడుతూ హైదరాబాదులోని కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు విషయం ఉప్పల వెంకటేష్ కి శ్రీశైలం ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ,సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అన్ని విధాలుగా అండగా ఉంట అని తెలియ జేశారు.లో ఉప్పల వెంకటేష్ తో పాటు, వారి తనయులు డాక్టర్ అఖిల్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, కరీంనగర్ గ్రామవాసి సంతోష్, శ్రీశైలం కి ధైర్యాన్ని కల్పించారు.

## జగిత్యాలలో బౌద్ధ ధమ్మ బహిరంగ సభకు ఆహ్వానం

**మే 7న సభ.. హాజరుకానున్న ప్రముఖులు**

అగ్ని ధార న్యూస్, (జగిత్యాల):

ఉత్తర తెలంగాణలో కొనసాగుతున్న బౌద్ధ ధమ్మ ప్రచార యాత్రలో భాగంగా మే 7న జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత నాలుగేళ్లుగా బౌద్ధ ధమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్న భంతే సత్యబోధి ఆధ్వర్యంలో ఈ యాత్ర కొనసాగుతోంది.

ఆర్మూర్, మెట్‌పల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో కాయితి శంకర్ (భారతీయ బౌద్ధ సంస్థ జిల్లా నాయకుడు) ఆధ్వర్యంలో గ్రామాల్లో ధమ్మ ప్రచారం కొనసాగుతోంది. కట్లకొండలో నిర్వహించిన బౌద్ధ ప్రవచనానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు తెలిపారు. మే 6 వరకు గ్రామాల్లో పర్యటిస్తూ మూఢనమ్మకాల నిర్మూలనతో పాటు గౌతమ బుద్ధ బోధించిన పంచశీల, కర్మ సిద్ధాంతం, పంచ స్కంధాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 7న బహిరంగ సభ యాత్ర ముగింపు సందర్భంగా మే 7న బౌద్ధం, కరుణ, మైత్రి, శీలం, సంఘం అంశాలపై బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు భారతీయ బౌద్ధ మహాసభ కార్యదర్శి చంద్రబోధి పాటిల్, భోపాల్ భారతీయ బౌద్ధ సంస్థ అధ్యక్షుడు మనోజ్ కుమార్, కాన్షిరాం అనుచరుడు ఉజ్వల్ కుమార్ తదితరులు హాజరుకానున్నారు. సామాజిక వేతలు, బాబా సాహెబ్ అనుచరులు, సమతా సైనిక్ దళ్ సభ్యులు, భారతీయ బౌద్ధ సంస్థ సభ్యులు, బహుజన సమాజ పార్టీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు

## అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌కు భూమి కేటాయించాలి

**తహసీల్దార్‌కు వినతి**

అగ్నిధార న్యూస్ ,(సుల్తానాబాద్),:



పట్టణంలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి కేటాయించాలని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

సుభాష్‌నగర్ పరిధిలోని 779 సర్వే నంబర్లకు చెందిన ప్రభుత్వ భూమిలో 10 గుంటలు కేటాయించాలని కోరారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్ అత్యవసరమని పేర్కొన్నారు. వినతిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే స్థల పరిశీలన చేసి భూమి కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, ఆరేపల్లి రాకేష్, మాజీ వార్డు సభ్యుడు ఆరేపల్లి ఇలారావు, నాతరి మోహన్, ఆరేపల్లి రాయమల్లు, చిలుముల ప్రదీప్, ఆరేపల్లి రితీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం,మార్చాల గ్రామానికి చెందిన పోలేమోని భాస్కర్ గౌడ్ కూతురి వివాహ వేడుక సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నూతన దంపతులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నరేష్ గౌడ్‌తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కి రాజీనామా చేసిన కర్కల్ పాడ్ సర్పంచ్



**కశీడువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కడ్తల్ మండలంలోని కర్కల్ పాడు గ్రామానికి చెందిన సర్పంచ్ బాణావత్ తేజు నాయక్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పనులు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని సర్పంచ్ బాణావత్ తేజు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో, టి పి సి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్య నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి,ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి , పరమేష్ ,తులసిరామ్, పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన మద్దూరి పెద్ద కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం స్థానిక సర్పంచ్ అనిత మల్లేష్ ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది అనంతరం సర్పంచ్ అనిత మల్లేష్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్, వార్డ్ సభ్యులు స్వామి గౌడ్, రాము, జ్యోతి లక్ష్మయ్య, గ్రామ పెద్దలు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ లో పాల్గొని చిత్ర పటానికి నివాళులు



**కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్ మండలం,లోని శంకర్ కొండ తండాలో నిర్వహించిన సర్పంచ్ మండ్లి రాములు తండ్రి కీ.శే. అంజయ్య దశదినకర్మ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కీ.శే. అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,అనంతరం మండ్లి రాములు కి మరియు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో, పల్గు తండా సర్పంచ్ రమేష్ నాయక్,పట్టణ అధ్యక్షులు మానయ్య,మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, సీనియర్ నాయకులు రాజా, జైపాల్, పత్య, జంగయ్య, జగురాం, చంద్రు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 3 రాష్ట్రాల్లో బీజేపీ జయభేరి

**శ్రేణుల సంబరాలు**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

దేశవ్యాప్తంగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధిక్యం సాధించబోతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బలమూరి వనిత మాట్లాడుతూ దేశంలో "కాంగ్రెస్ ముక్త్ భారత్" లక్ష్యంగా బీజేపీ వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బెంగాల్ రాష్ట్రంలో సాధించిన విజయం రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా పునరావృతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో సాధించిన విజయం కార్యకర్తలకు ఉత్తేజాన్నిచ్చిందన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బెంగాల్ భూమిపై బీజేపీ విజయం సాధించడం చారిత్రాత్మకమని అన్నారు. దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు విధానాలు ఉండకూడదని నినదించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆవిర్భావ స్థలంలో బీజేపీ విజయం సాధించడం వారికి ఘన నివాళి అని పేర్కొన్నారు.బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో విజయం తెలంగాణలో రాబోయే బీజేపీ ప్రభుత్వానికి నాంది అని అన్నారు. అస్సాం, బెంగాల్ రాష్ట్రాల్లో విజయాలు దేశ వ్యతిరేక శక్తులపై బీజేపీ సాధించిన విజయాలని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభావం పెరుగుతోందని, తెలంగాణలో కూడా అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్, సుల్వ లక్ష్మి నర్సయ్య, జక్కుల నరహరి, కొండపర్తి సంజీవ్, మండల అధ్యక్షులు ఐత పవన్, మచ్చ విశ్వాస్, మడికొండ శ్రీనివాస్, సిరిశెట్టి మల్లేష్, రాజేష్ శర్మ, కన్నూరి భాస్కర్, బూడిద రమేష్, ఆడెపు కార్తీక్, రాం అశోక్, భూషిపాక సంతోష్, ఆంకార్ భరత్, పంగ రవితేజ, సాయి ప్రదీప్, కన్నూరి రాజనీకర్, బుంగ మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలశీలోనీ జూలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ భర్త రాములు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలి పోవడంతో స్థానిక బీ ఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా నిర్మాణానికి సిమెంట్ ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఉప సర్పంచ్ కోటేశ్వర్ మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారుద

## వరి కొనుగోలు లోపాలపై మహమ్మదాబాద్‌లో రైతుల నిరసన



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సోమవారం వరి రైతులు ధర్నా నిర్వహించి కొనుగోలు వ్యవస్థలోని లోపాలను వెలుగులోకి తెచ్చారు. సుమారు 20 రోజులుగా ధాన్యం కేంద్రాలకు తీసుకువస్తున్నప్పటికీ కొనుగోలు జరగకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టోకెన్లు జారీ చేసినా అమలు జరగడం లేదని విమర్శించారు. బీజేపీ నాయకుడు కురువ కృష్ణ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికే పరిమితమై, రైతులకు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలతో ధాన్యం కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రాష్ట్ర స్థాయిలో సమన్వయం లేకపోవడం వల్ల సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నైట్ వాచ్ సదుపాయం లేకపోవడం, తూకం చేసిన వడ్లు లారీలకు ఎక్కించడంలో జాప్యం వంటి సమస్యలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. మిల్లర్లు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ప్రతి పథకం ప్రజలకు చేరాలి

**: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రజలకు చేరాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం ఎన్టిపిసి పీటీఎస్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదలు, మహిళలు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, వాటి వివరాలు ప్రజా ప్రతినిధులకు పూర్తిగా తెలియక ప్రజలకు చేరడంలో లోపాలు ఉన్నాయని గమనించానన్నారు. ఈ నేపథ్యంలో పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రజా ప్రతినిధులు, స్వశక్తి మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలను రూపొందించి అమలు చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రామగుండాన్ని పునర్నిర్మాణం చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు, ఉప ముఖ్యమంత్రి సహా మంత్రులంతా సహకరిస్తున్నారని తెలిపారు. రామగుండం దేశానికి విద్యుత్ సరఫరా చేయడంతో పాటు రాష్ట్రానికి తాగునీరు, సాగునీరు అందిస్తున్న ప్రాంతమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిధులు రాబట్టి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. నగర పాలక సంస్థ ద్వారా రూ.577 కోట్ల అభివృద్ధి పనులు, సింగరేణి సంస్థ ద్వారా రూ.105 కోట్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.230 కోట్లు, ఐటీఐని ఏటీసీగా అభివృద్ధికి రూ.50 కోట్లు, ఫ్లైఓవర్‌కు రూ.25 కోట్లు, పెద్దంపేట డబుల్ రోడ్డు రూ.20 కోట్లు, ధర్మారం--కుక్కలగూడూరు రోడ్లకు రూ.60 కోట్లు, ఇతర రహదారులకు రూ.110 కోట్లు, హామ్ రోడ్లకు రూ.150 కోట్లు, లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.75 కోట్లు, పాలకుర్తి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు రూ.400 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనానికి రూ.25 కోట్లు, అదనపు భవనానికి రూ.160 కోట్లు, కోర్టు భవనానికి రూ.50 కోట్లు, నర్సింగ్ కళాశాలకు రూ.36 కోట్లు, పీజీ కాలేజీ భవనానికి రూ.10 కోట్లు, అంబేద్కర్ పార్క్‌కు రూ.12 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. సింగరేణి పాత పవర్ హౌస్ స్థలం సహా ప్రభుత్వ భూములను ఇందుకు పరిశీలిస్తున్నామన్నారు. ఎన్టిపిసి ద్వారా మరిన్ని విద్యుత్ యూనిట్లు, మేడిపల్లి ఓసీపీ వద్ద జలవిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రామగుండాన్ని విద్య, వ్యాపార, ఉపాధి కేంద్రంగా మాత్రమే కాకుండా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రామగుండం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లు, స్త్రీ నిధి అమలు, వాటర్ హార్వెస్టింగ్, అమృత యాప్ సేవల్లో రామగుండం ముందంజలో ఉందన్నారు. జనగణనలో స్వీయ నమోదు సదుపాయాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో గంగయ్య, ఎస్ఈ గురువీర, పీడీ (హౌసింగ్) రాజేశ్వర్, ఇతర శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమర్పించారు. వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల స్టాళ్లను ఎమ్మెల్యే, మేయర్ సందర్శించారు.

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యుత్ భద్రత పోస్టర్ ఆవిష్కరణ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, చీరల పంపిణీ ప్రారంభించారు. రూ.48.58 కోట్ల స్త్రీ నిధి చెక్కులు పంపిణీ చేయడంతో పాటు పీఓఎస్ యంత్రాలను ఎస్ఎల్ఎఫ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలని కవిత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం తిరుపతి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## భూసార పరీక్షల ఆధారంగా పంటల సాగు చేయాలి..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను గుండారం రైతు వేదికలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీ వైనాల రాజు మాట్లాడుతూ నేల ప్రాముఖ్యత, నీటి ప్రాముఖ్యత, పర్యావరణం గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా కె వి కె రామగిరిఖిల్లా శాస్త్రవేత్త శ్రీ వినోద్ కుమార్ మాట్లాడుతూ భూసార పరిరక్షణ మరియు దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా పంటల మార్పిడి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది, మరియు భూసార పరీక్షలు తప్పనిసరిగా రైతు సోదరులు చేసుకోవాలని దాని ద్వారా మాత్రమే ఎరువుల వినియోగం చేయాలని సూచించడం జరిగింది అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ నేలలో సేంద్రియ కర్బనం యొక్క ప్రాముఖ్యత ను మరియు దాని పెంపొందించుకునే విధానం గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా పంట అవశేషాలను కాల్చివేయకుండా భూమిలో కలియ పెట్టుకోవాలని పచ్చి రొట్టె ఎరువులు పెంచుకోవాలని తెలియజేయడం జరిగింది, అదేవిధంగా ఎలక్ట్రిసిటీ/ట్రాన్స్ కో డిపార్ట్మెంట్ ఏఈ మాట్లాడుతూ వారి శాఖలో గల వివిధ పథకాలను వివరించడం జరిగింది, అదేవిధంగా ఏఎంసి సెక్రెటరీ మాట్లాడుతూ పథకాలను తెలియజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ శ్రీ వైనాలా రాజు గుండారం గ్రామ సర్పంచ్ శ్రీ జంగిలి పోచాలు కె.వి.కె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ ఎలక్ట్రిసిటీ ఏఈ కమాన్ పూర్, రామగిరి ఏంసి సెక్రెటరీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## షాక్‌లో ఆర్సీబీ.. 18 ఏళ్ల బంధానికి స్వస్తి!

ఐపీఎల్ 2026 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సూపర్ ఫామ్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు సీజన్‌లో 9 మ్యాచ్‌లాడిన ఆర్సీబీ ఆరు విజయాలు సాధించి 12 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈసారి సీజన్‌లో ఆర్సీబీ సక్సెస్ వెనుక చాలా మంది ఆటగాళ్ల కృషి దాగుంది. బ్యాటింగ్ విభాగంలో కోహ్లితో పాటు కెప్టెన్ పటీదార్, దేవదత్ పడిక్కల్, టిమ్ డేవిడ్‌లు అదరగొడుతుంటే, బౌలింగ్‌లో హాజిల్‌వుడ్, భువనేశ్వర్, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్యాలు స్థిరమైన ప్రదర్శన కొనసాగిస్తున్నారు.

# ప్రజావాణికి అధికారులు రావాలి

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లిటౌన్**

ఇన్ని రోజులు రాష్ట్ర స్థాయిలో అదేవిధంగా జిల్లాస్థాయి కలెక్టరేట్లో మాత్రమే నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల సౌకర్యార్థం, దూర భారం తగ్గించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వ ఆదేశం మేరకు సోమవారం నుండి, రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరించే ప్రజావాణి కార్యక్రమానికి డివిజనల్ స్థాయిలో పనిచేసే అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలు తక్షణం పరిష్కారమయ్యే విధంగా ప్రజావాణి కార్యక్రమాన్ని వికేంద్రీకరణ చేశారు. సోమవారం పెద్దపల్లిలో రెవెన్యూ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డిఏఓ జె స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 12 గంటల 20 నిమిషాల వరకు నాలుగు శాఖలు విద్యాశాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, హౌసింగ్ అధికారులు, మాత్రమే హాజరయ్యారు. ఇందులో ఇద్దరు మండల స్థాయి అధికారులు హాజరు కావడం గమనర్హం డివిజన్ స్థాయిలో పనిచేసే పలు కీలక శాఖల అధికారులు హాజరు కాలేదు. ఇది ఇలా ఉంటే కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల తాకిడి ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా డివిజన్ స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి విస్తృత ప్రచారం జరగాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి రాబోయే రోజుల్లో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలి. ప్రజావాణికి రెండు దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఇఓ కార్యాలయ సూపరింటెండెంట్ సురేందర్, శ్రావణ్ కుమార్, ఎస్ డి తాజ్, అంజయ్య, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాకు ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**
**100 కంపెనీలు పాల్గొననున్న జాబ్ మేళా**
**వేదిక వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.**
**వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**



అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మే-04:

మే 6న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కోసం అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం డీసీపీ రామ్ రెడ్డి తో కలిసి జాబ్ మేళా వేదికగా ఏర్పాటు చేసిన వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మే 6న జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 100 కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో యువత హాజరు కానున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సరిపడా కుర్చీలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థుల నమోదు కోసం అవసరమైన రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, తగిన సంఖ్యలో కంప్యూటర్ వ్యవస్థలను వేగవంతమైన ఇంటర్నెట్, వైఫై , సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్స్ ,అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజశేఖర్, డి వై ఎస్ ఓ సురేష్, ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

# ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**విపక్షనేతలపై కేసులు పెట్టటం కాదు..**
**ప్రజల భద్రతపై దృష్టి పెట్టండి**
**ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు మొద్దు నిద్ర వీడాలి**
**బీఆర్ఎస్ హయాంలో కరీంనగర్ సేఫ్ సీటీగా మార్చాం**
**కాంగ్రెస్ పాలనలో నేరాల్లో బీహార్, ఉత్తరప్రదేశ్‌తో తెలంగాణ పోటీ**



**కార్పొరేషన్ :** రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు విపక్ష నేతలు, బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధించడం కాదని, ప్రజల భద్రత, రక్షణ కల్పించేందుకు పని చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్‌ను సేఫ్ సీటీగా మార్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని 769 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, కానీ రేవంత్‌రెడ్డి పాలనలో పట్టపగలే తుపాకులతో దుండగులు వచ్చి నగల షాపును దొచుకొని పోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఇంత జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన పీఎంజే నగల షాపు దోపిడీ దుండగుల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కేటీఆర్ సోమవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఎంజే నగల షాపునూ పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కరీంనగర్ చరిత్రలోనే ఇలాంటి దుర్మాగమైన సంఘటన జరగలేదన్నారు. ఐదుగురు దుండగులు తుపాకులతో వచ్చిన నగల షాపును దొచుకొవటం దురదృష్టకరమన్నారు. దుండగులు జరిపిన కాల్పుల్లో షాపు సిబ్బంది చనిపోయారన్న భయంతో దుండుగులు పారిపోయారే తప్ప పోలీసుల రావడంతోనో.. ప్రభుత్వ స్పందన వల్లో జరగలేదన్నారు. కేసీఆర్ పాలనలో రైతులకు రైతుబంధు, 24 గంటల కరెంటు ఇవ్వటం, నీటి వనరులను వినియోగంలోకి తీసుకురావటం వల్ల దేశంలోనే వ్యవసాయంలో హర్యానా, పంజాబ్‌లను దాటుకొని ముందు వరుసలో నిలబడిందన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో బీహార్, ఉత్తరప్రదేశ్‌ను దాటి నేరాల్లో ముందంజలో ఉండే దౌర్భగమైన పరిస్థితిలో రాష్ట్రం ఉందన్నారు. సంఘటన జరిగి 32 గంటలు గడిచిపోయినా ఇప్పటి వరకు వారిని పట్టుకోలేదంటూ ఎంత హీనస్థితిలో పోలీసు వ్యవస్థ ఉందో అర్థం చేసుకొవచ్చునన్నారు. శాంతిభద్రత పర్యవేక్షించాల్సిన శాఖ ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉందని, మరి ఆయన ఏం చేస్తున్నారో.., వారి పోలీసులు ఏం చేస్తున్నారో.. అర్థం అవుతుందన్నారు. కేసీఆర్ హాయంలో కరీంనగర్‌ను సేఫ్ సిటీగా మార్చాలన్న ఆలోచనతో నగరంలో 769 సీసీ కెమెరాలను ప్రత్యేక చోరవ తీసుకొని ఏర్పాటు చేయటంతో పాటుగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం కూడా చేశామన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అపార్ట్‌మెంట్లు, ఇతర గేటెడ్ కమ్యూనిటీల ద్వారా నగరంలో వేల సంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు అయ్యాయన్నారు. నగరం సేఫ్ సీటీగా ఉండాలని, ఎవరైనా నేరం చేయాలంటే భయపడే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పట్టపగలే దుండుగులు తుపాకులతో దోపిడీ చేస్తుంటే నగరంలోని పోలీసులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు.

**సోషల్‌మీడియాలో పోస్టులు పెడితే జైలుకు పంపడమేనా.. పోలీసుల పని**

ఎప్పుడో 20 ఏళ్ల కిత్రం కేసులను ముందుకు తీసుకువచ్చి బీఆర్ఎస్ కార్పొరేటర్లను జైల్‌కు పంపించటం, బీఆర్ఎస్ యువత ఏవైనా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే పోన్లు చేసి బెదిరించటం, ఒక ట్వీట్ చేస్తే 20 రోజులు జైల్‌లో పెట్టటం ఇదేనా పోలీస్ అంటే అని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎంత అరాచకమైన పరిపాలన, శాంతిభద్రతలు అనేవి ఎక్కడ లేకుండా పోయయన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్ నేరాల్లో పోటీ పడే పరిస్థితికి వచ్చిందన్నారు. సేఫ్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ రెండున్నర పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోతున్నాయన్నారు. సంఘటన జరిగిన వెంటనే అన్ని వైపుల నాకాబందీ చేసి తక్షణ చర్యలు చేపట్టి ఉంటే దుండగులను పట్టుకునే అవకాశం ఉండేదని తెలిపారు. ఇప్పటి వరకు వారిని పట్టుకోలేదని ఎంత చేతగానికి ప్రభుత్వం ఉందో అర్థం అవుతుందన్నారు. పోలీసులు అంటే రాజకీయ కక్ష సాధింపు వ్యవస్థగా, కొనుగోలు కేంద్రాల వద్ద విపక్షాలు ధర్నా చేస్తే అరెస్టులు చేయటానికి మాత్రమే పోలీసులు ఉంటారా.. అని ప్రశ్నించారు. ప్రజలకు భద్రత కల్పించే విషయంలో పోలీసులు పని చేయరా అని నిలదీశారు. శాంతిభద్రతలు నిర్వహించటం లాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజల్లో మనోధైర్యం నింపాటానికి ఏం కార్యక్రమాలు చేయరా..? అని ప్రశ్నించారు. ఎంత సేపు సోషల్ మీడియాలో పోస్టు పెడితే వేధించడమే పోలీసుల పనా అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ప్రజలకు శాంతిభద్రతలు కాపాడే శక్తి ఉందా లేదా అని ప్రశ్నించారు. సంఘటన స్థలానికి ముందే కోర్టు ఉందని, కూత వేటు దూరంలో కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి ఉంటారని, ఎప్పుడు వందల మంది పోలీసులు అక్కడే ఉంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంత మంది పోలీసులు ఉండి ఏం చేస్తున్నారో ఆలోచన చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి కూర్చోవటం కాదని, శాంతిభద్రతలను కమాండ్ చేయటం నేర్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ నేతలను వెంటబడి వేధించటం కాదు చేతనైతే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పోలీసులు, ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాల్సినా అవసరం ఉందన్నారు.

**ఒక్క మంత్రి జాడలేదు..**

సంఘటన జరిగి నలుగురు సిబ్బందికి తుపాకీ గాయాలు అయితే ప్రభుత్వం నుంచి ఒక్క మంత్రి అయినా వచ్చి పరిశీలించారా..? అని ప్రశ్నించారు. ఇక్కడ ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఒక్కరి సమయం దొరకటం లేదా అని నిలదీశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మెలుక్కొని ప్రజలక శాంతిభద్రతలు కల్పించాల్సినా అవసరం ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. బీఆర్ఎస్ హాయంలో ప్రజలకు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఉన్నా శాంతిభద్రతలు కాపాడే విషయంలోనూ అన్ని తీరుల్లో సౌకర్యాలు పోలీసులు అందించటం జరిగిందన్నారు. కరీంనగర్ పోలీసులు బీఆర్ఎస్ నాయకులను వెధించటం, బీఆర్ఎస్ కార్పొరేటర్లపై కేసులు పెట్టి జైల్‌లో వేయటం ఇదే పని చేయటం తప్ప మరొకటి చేయటం లేదన్నారు. వీటి అన్నింటిని తాము గుర్తు పెట్టుకుంటామని, కాంగ్రెస్ ప్రైవేటు సైన్యంగా పని చేస్తూ అత్యుత్సాహం చూపిస్తున్న పోలీసులను తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రజలకు రక్షణ కల్పించకుండా బీఆర్ఎస్ నాయకులను వేధించే పోలీసులను తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానిక పోలీసులు కూడా వెంటనే ఆ దుండగులను పట్టుకోవాలని సూచించారు. బండి సంజయ్ కోట్లాది రూపాయాలు కుమ్మరించి మున్సిపల్ ఎన్నికల్లో అత్తెసరుగా గెలుపొందారని విమర్శించారు. బండి సంజయ్‌కి శవాలు, శివాలు తప్ప ఆయన ఏం తెలుసని ప్రశ్నించారు. సంజయ్ విమర్శిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని, హోం శాఖ, పోలీసులను విమర్శించాలి తప్ప బీఆర్ఎస్ ఎందుకు విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిపై ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్ పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవి శంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి.. కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి

**కోరుట్ల :** కోరుట్ల డివిజన్ స్థాయిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి పేర్కొన్నారు. కోరుట్ల పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను డివిజన్ స్థాయి అధికారులు, తహసీల్దార్లతో కలిసి ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుంచి ప్రజలు సమస్యలు విన్నవించు కోడానికి ప్రజావాణికి వచ్చారని తెలిపారు. అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించాలని, సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 ఫిర్యాదులు అందినట్లు ఆర్డీవో వివరించారు. ఇందులో రెవెన్యూ విభాగానికి సంబంధించి 7 దరఖాస్తులు, మున్సిపల్-01, పంచాయతీ రాజ్-01 వినతులు వచ్చాయని తెలిపారు. ప్రతీ సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో జైపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డీఈ ఈ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ప్రజా పంపిణీ రేషన్ పై ఫిర్యాదు



**రేషన్ బియ్యంలో తుట్టెలు రాళ్లు మెరిగలు**

అగ్నిధార న్యూస్ కమన్పూర్

పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మే 4 సొమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాపంపిణీ ద్వారా ప్రజలకు అందచేస్తున్న రేషన్ సన్నబియ్యంలో పెద్ద రాళ్ళు, చిన్నచిన్న రాళ్ళు మెరిగలు నూకలు వస్తు న్నాయని ఆధారాలతో ప్రజావాణిలొ జిల్లాకలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు కమాన్ పూర్ మండలం రొంపికుంట నివాసి సామాజిక కార్యకర్త కూచన మల్లయ్య మహర్షి తెలిపారు. పది కిలోల రేషన్ బియ్యం శుభ్రం చేస్తే 50 పెద్దరాళ్ళు 550 చిన్న చిన్నరాళ్ళు 350 మెరిగలు 700 గ్రాముల నూకలు తుట్టెలుకట్టిన బియ్యం వచ్చినట్లు ప్రజావాణిలో కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులొ తెలుపగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అలాంటి బియ్యం ఎవరు తీసుకోవద్దని ,ఈసారి నిజామాబాద్ సంబంధిం చిన బియ్యం వచ్చాయని తెలుపుతు పౌరసరఫరాల శాఖను పరిశీలించాలని ఆదేశించారని ఆయన తెలిపారు,ఎంతో ప్రతిష్టా త్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ సంక్షేమ పథకంవల్ల ప్రభుత్వానికి మంచిపేరు రావాలంటే సంబంధించిన మంత్రి నాణ్యమైన సన్న బియ్యం పథకానికి చెడ్డపేరు తెస్తున్న మిల్లర్ల పై తగిన చర్య తీసుకొని పథకాన్ని పగడ్బంధిగ అమలుచేయాలని కోరుతూ ఈ విషయమై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పేషికి ఆధారాలతో లేకరాస్సానని ఆయన తెలిపారు

## అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలి



**ప్రజావాణి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

అగ్నిధార పెద్దపల్లి, మే 04:

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుధాకర్ రవీందర్, శోభన్ తన సర్వేనెంబర్ 556 లోని ఎకరం 22 గుంటల భూమి ఉందని దీనిని కొందరు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నారని దీనిని పరిశీలించి ఆ పట్టా రద్దు చేసి మా పేరును విరాసిత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన ఎం రాఘవరెడ్డి తనకు అన్నం పెట్టకుండా పోషణకు వేధిస్తున్న ఇద్దరు కుమారులు కోడలి పై చర్య తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిగా రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన జి సుమలత తనకు జీవనోపాధి కింద ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**
**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**

**ములుగు :** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు.డివిజన్ స్థాయిలో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాహశీల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

## పంటలను కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

**దండేపల్లి :** ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమాషా చేస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపల్లి విజిత్ రావు మండిపడ్డారు. ఎలాంటి తరుగు షరతులు లేకుండా రైతులు పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంటలను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధాన్యానికి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బస్తాకు 3 కిలోల చొప్పున కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. కాంట అయిన తర్వాత తరలించడానికి బ్యాగుకు రూ. రెండు చొప్పున ఇవ్వాలని లారీ యజమానులు అడుగుతున్నారని అన్నారు. మొక్కజొన్న పంటను ఎకరానికి 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, 40 క్వింటాల్ల వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన నిర్వహించడంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరిస్తానని, రైతులు నష్టపోకుండా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడం బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన విరమించారు.



## ఏంటీ ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడా..?

ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898-ఏడీ' ప్రాంఛైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళుతుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ నేడు కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ఫైనల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి 2898-ఏడీ'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.

## బాడీ షేమింగ్‌తో నరకం చూశా.. 15 రోజులు ఆసుపత్రిలో చికిత్స





ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖా వాణి కుమార్తెగా ప్రేక్షకులకు పరిచయమైన సుప్రిత ఇటీవల తన వ్యక్తిగత జీవితంలోని కఠిన అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సోషల్ మీడియా స్టార్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, ప్రస్తుతం హీరోయిన్‌గా సినీ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రిత, సోషల్ మీడియాలో ఎదురైన విమర్శలు, బాడీ షేమింగ్ కామెంట్లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పారు. బరువు తగ్గాలనే ఆరాటంలో తాను అనుసరించిన తప్పుడు ఆహారపు అలవాట్లు తన ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీశాయని వెల్లడించారు.రోజుకు 15 గంటల పాటు ఏమీ తినకుండా ఉండి, తర్వాత ఒక్కసారిగా హెవీ ఫుడ్ తీసుకునేదాన్ని. దీంతో వాంతులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చాయి. 15 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. నీళ్లు తాగినా కూడా పడని పరిస్థితి. ఆ నొప్పి తట్టుకోలేక ఒక దశలో 'నన్ను చంపేయండి' అని అమ్మను అడిగాను అంటూ తన అనుభవాన్ని వివరించారు.

## బన్నీ సీక్రెట్స్ వైరల్.. అల్లు అర్జున్‌పై శిరీష్ సరదా కామెంట్స్!



పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ క్రేజ్‌ను సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా 'పుష్ప' సినిమాతో ఆయన రేంజ్ అమాంతం పెరిగిపోయింది. ఉత్తరాదిలో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుని, టాప్ స్టార్‌ల సరసన నిలిచాడు. దీంతో బన్నీతో సినిమా చేయడానికి పలువురు దర్శకులు ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి సమయంలో ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఆయన తమ్ముడు అల్లు శిరీష్ చేసిన కామెంట్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. గతంలో అల్లు శిరీష్, నటుడు అలీ హోస్ట్ చేసిన 'అలీతో సరదాగా' కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యాడు. ఆ సందర్భంగా తన అన్న అల్లు అర్జున్ గురించి సరదాగా మాట్లాడుతూ చిన్నప్పటి జ్ఞాపకాలను పంచుకున్నాడు. శిరీష్ మాట్లాడుతూ, చిన్నప్పుడు బన్నీకి చదువు అంతగా రాదని సరదాగా చెప్పాడు. "అమ్మ రాత్రంతా కూర్చోబెట్టి ఎంత చదివించినా, ఉదయానికి చదివింది మొత్తం మర్చిపోయేవాడు. పరీక్షల్లో కూడా పెద్దగా రాసేవాడు కాదు" అంటూ నవ్వుతూ చెప్పిన వ్యాఖ్యలు ఇప్పుడు మళ్లీ వైరల్ అవుతున్నాయి. ఇక మరో సందర్భంలో తమ అన్నదమ్ముల మధ్య ఉన్న అనుబంధాన్ని కూడా శిరీష్ వివరించాడు. "నేను ఏ కొత్త డ్రెస్ వేసుకున్నా ముందుగా బన్నీ వేసుకునేవాడు. తర్వాత నేను వేసుకుంటే అందరూ 'ఇది బన్నీ డ్రెస్ కదా' అని అడిగేవారు" అంటూ చిన్ననాటి సంఘటనలను గుర్తు చేసుకున్నాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుండగా, అభిమానులు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరు బన్నీ చిన్నప్పటి విషయాలు తెలిసి ఆశ్చర్యపోతుండగా, మరికొందరు అన్నదమ్ముల బాండింగ్‌ను మెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా, అల్లు అర్జున్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నాడు. 'పుష్ప 2' విజయానంతరం ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు దర్శకుడు అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ పోస్టర్‌లో బన్నీ లుక్ పూర్తిగా భిన్నంగా ఉండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.



## 'వారణాసి' షూటింగ్‌కు నీటి కష్టాలు... రాజమౌళి ప్లాన్‌కు బ్రేక్ పడిందా!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. భారీ బడ్జెట్‌తో శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై నిర్మితమవుతున్న ఈ చిత్రం కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భారీ సెట్లు నిర్మించారు. ముఖ్యంగా రాజేంద్రనగర్‌లోని గగన్‌పహాడ్ ప్రాంతంలో వేసిన సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సినిమాలో భాగంగా నీటి అడుగున జరిగే కొన్ని సన్నివేశాలను చిత్రీకరించేందుకు రాజమౌళి ప్లాన్ చేశారట. ఇందుకోసం భారీ స్థాయిలో నీరు అవసరమవుతుందని, దాదాపు 10 వేల లీటర్ల సామర్థ్యం గల 150 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయాలని నిర్మాణ సంస్థ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ను సంప్రదించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఎండలు తీవ్రంగా ఉండటం, నగరంలో నీటి డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ అభ్యర్థనను వాటర్ బోర్డ్ తిరస్కరించిందని వార్తలు వినిపిస్తున్నాయి. సరఫరా చేసే నీటిని శుద్ధి చేసి వినియోగించుకోవాలని, ట్యాంకర్ ఛార్జీలను నిర్మాతలే భరిస్తారని లేఖలో పేర్కొన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో అంతటి నీటిని అందించడం సాధ్యం కాదని అధికారులు తెలిపినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. ఇక మరోవైపు మహేష్ బాబు ఇటీవల జర్మనీకి వెళ్లి బ్లాక్ ఫారెస్ట్‌లో ట్రెక్కింగ్, ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. త్వరలోనే తదుపరి షెడ్యూల్ ప్రారంభం కానుండగా, మే 18 నుంచి అండర్‌వాటర్ సన్నివేశాల షూటింగ్ చేపట్టాలని చిత్రబృందం యోచిస్తోంది. ఈ సినిమాలో మహేష్ బాబు ద్విపాత్రాభినయం పోషిస్తుండగా, 'రుద్ర' మరియు 'శ్రీరాముడు' పాత్రల్లో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తుండగా, సంగీతాన్ని ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ భారీ చిత్రం గురించి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నీటి వివాదం నిజమా కాదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది.

## త్రిష బర్త్ డే స్పెషల్.. పోస్టర్ విడుదల, అవనిగా మెప్పించనున్న చెన్నై చంద్రం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ ఎపిక్ 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా నటి త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పోస్టర్‌లో త్రిష ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపిస్తూ ఆకట్టుకుంది. అయితే ఇది కేవలం గ్లామర్ పాత్ర మాత్రమే కాదని, కథలో కీలక పాత్ర పోషించబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, త్రిష పోషిస్తున్న 'అవని' పాత్ర సినిమా కథలో కీలక మలుపులు తీసుకువచ్చే ప్రధాన అంశంగా ఉండనుంది. ముఖ్యంగా ఈ పాత్ర చుట్టూనే సినిమా నెరేషన్ తిరిగే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే, ఈ పాత్రలో ఎక్కువ ఎమోషనల్ వెయిట్, డెప్త్ ఉండబోతుందని తెలుస్తోంది. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్‌కే పరిమితం కాకుండా, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా అవని పాత్ర ఉండటం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు 'విశ్వంభర' ఒక స్ట్రాంగ్ కంబ్యాక్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో పవర్‌ఫుల్ పాత్ర దక్కడం ఆమె కెరీర్‌కు మరో మైలురాయిగా మారవచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మెగాస్టార్ చిరంజీవి-త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ప్రధాన హైలైట్. గతంలో వీరిద్దరి మధ్య ఉన్న ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా మలచబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ఇద్దరి ట్రాక్ సినిమా ఎమోషనల్ కోర్‌గా నిలుస్తుందని టాక్. ఈ చిత్రానికి దర్శకుడు వశిష్ట విజువల్ ట్రీట్ ఇవ్వడానికి భారీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు ఈ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాయని సమాచారం. దీంతో 'విశ్వంభర' విజువల్‌గా కూడా అద్భుతంగా ఉండనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ అనిపించే స్థాయిలో ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో రూపొందుతోంది. మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశముంది.




Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com